RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 234 పేజీలు - 08 సోమవారం 20 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# బిల్లులు పాసయ్యేనా?



## నేటి నుంచి వర్షాకాల సమావేశాలు

### - పార్లమెంట్ ముందుకు కీలక బిల్లులు

- రసవత్తరంగా సాగనున్న సమావేశాలు
-కేంద్రాన్ని నిలదీసేలా ప్రతిపక్షాల వ్యూహం
-నీట్, అయోధ్య అంశాలపై పోరుకు సిద్ధం
దీటుగా ఎదుర్కొనేందుకు అధికారపక్షం రెడీ
అఖిలపక్ష భేటీలో రగడ.. విపక్షాల వాకౌట్

**తొలి అక్షరం/న్యూ ఢిల్లీ, జూలై 19 :** నేటి నుంచిపార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. సోమవారం నుంచి ఆగస్టు 13 వరకుజరగనున్న ఈ సమావేశాలు దేశ చరిత్రలోకీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా కేంద్రండీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ లాంటి కీలకబిల్లులను తీసురాబోతున్నట్లుగా మెజారిటీరాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. గతసమావేశాల్లో ఆమోదించు కోలేకపోయిన మోదీసర్కార్ ఈ సెషన్లో వాటిని ఆమోదించుకోవాలనేగట్టి పట్టుదలతో ముందుకు వెళ్తున్నాయి. ఇప్పటికేపార్టీల్లో చీలికలు, ప్రాంతీయ పార్టీల నుంచిఎన్డీఏకు లభిస్తున్న మద్దతుతో మెజార్టీ మార్క్ఉన్నట్లుగా అంచనాతో ఉన్నారు. దీంతో ఈసమావేశాలు రసవత్తరంగాసాగనున్నాయి.

మిగతా 2లో.



# పీవీ సింధు చారిత్రక విజయం

## జపాన్ ఓపెన్ టైటిల్ వశం

### ఫైనల్లో యమగూచిపై ఘన విజయం

**తొలి అక్షరం/టోక్యో (జపాన్) జూలై 19:** భారత అగ్రశ్రేణి షట్లర్, తెలుగు తేజం పి.వి సింధు చరిత్ర సృష్టించింది. జపాన్ ఓపెన్ సూపర్ 750 టైటిల్ సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో మూడుసార్లు ప్రపంచ చాంపియన్ అకానె యమగూచి (జపాన్)పై 21-17, 21-17తో పి.వి సింధు వరుస గేముల్లో గెలుపొందింది. 50 నిమిషాల టైటిల్ పోరు థ్రిల్లర్లో అన్‌సీడెడ్ సింధు అద్భుత విజయం సాధించింది. 2024 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ (సూపర్ 300) తర్వాత సింధుకు ఇదే తొలి టైటిల్ కాగా.. 2022 సింగపూర్ ఓపెన్ (సూపర్ 500) తెలుగు తేజానికి ఇదే తొలి మేజర్ టైటిల్. 31 ఏండ్ల వయసులో జపాన్ ఓపెన్ విజేతగా నిలిచిన సింధు.. ఈ ఘనత సాధించిన తొలి భారత

మిగతా 2లో.



## జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం..

### ట్రైనీ ఐపీఎస్ పై కేసు

హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో దారుణ ఘటన
మహిళా ఐపీఎస్ ట్రైనీపై లైంగిక వేధింపులకు పాల్పడిన సహోద్యోగి
ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు
కత్తితో బెదిరించి, అభ్యంతరకర వీడియోలు తీశాడని బాధితురాలి ఫిర్యాదు
బాధితురాలి భర్తకే ఆ వీడియోలను పంపినట్లు ఆరోపణలు




**తొలి అక్షరం/హైదరాబాద్‌జూలై 19 :** దేశంలోనే అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రమైన హైదరాబాద్ లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ లో ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న తీవ్ర ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డి అనే ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.


మిగతా 2లో.

# లిస్టు రెడీ..

## ఆ ఎమ్మెల్యేలు సర్దుకోవాల్సిందే..

### డిసైడ్ అయిన చంద్రబాబు

**తొలి అక్షరం/అమరావతి జూలై 19:** కట్టుతప్పిన ఎమ్మెల్యేల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. రెండేళ్లుగా ఎమ్మెల్యేల పనితీరుపై దిశానిర్దేశం చేస్తున్నా కొందరు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఇకపై అటువంటి వారిని ఎంత మాత్రం ఉపేక్షించే పరిస్థితి లేదని సీఎం స్పష్టం చేస్తున్నారు. పార్టీ ముఖ్యనేతలతో ఈ విషయమై తన అంతరంగాన్ని సీఎం బయటపెట్టడంతో టీడీపీ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. కొందరు ఎమ్మెల్యేలు ఎన్నిసార్లు చెప్పినా పనితీరు మార్చుకోవడం లేదని, దాంతో వారిని వదిలించుకోవడమే మేలు అన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చారని



మిగతా 2లో.

## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం..

### 12 మంది మృతి

భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు
పూంచ్, రాజౌరీ జిల్లాల్లో తీవ్ర ఆస్తి నష్టం
నిరసన రద్దు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం
ఇంకా పలువురి ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు



2లో.

## ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్

**తొలి అక్షరం/అమరావతి జూలై 19:** రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల



మిగతా 2లో.



2లో.

## తమ్మినేని భూ కబ్జా

2023లో కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్
సీతారాం, భార్య, కుమారుడిపై కేసు
యజమాని ఉన్నా ఫేక్ డెత్ సర్టిఫికెట్
తప్పుడు వారసత్వ పత్రాల సృష్టి
బాధితుడి ఫిర్యాదుతో 13 మందిపై కేసు
సహకరించిన సబ్ రిజిస్ట్రార్‌పైనా నమోదు

# సర్ పై దృష్టి

పది రోజులు నియోజకవర్గాల్లో పర్యటించాలి
ఈ నెల 30న పూర్తి స్థాయిలో మళ్లీ సమీక్ష నిర్వహిస్తాం
: సర్ పై జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్‌జూలై 19 :** సర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పది రోజులు నియోజకవర్గాల్లో పర్యటించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. పొడిగింపును ఒక అవకాశంగా తీసుకోవాలని సూచించారు. సర్ పై ప్రతి ఒక్కరు సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ చుట్టూ తిరుగుతూ గాంధీభవన్ కు వస్తామంటే కుదరదని తేల్చి చెప్పారు. అన్ని విషయాలపై ఈ నెల 30న పూర్తి స్థాయిలో మళ్లీ సమీక్ష నిర్వహించి, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు స్వీకరిస్తామని



మిగతా 2లో.

# పీవీ సింధు చారిత్రక విజయం

**మొదటిపేజీ తరువాయి**

షట్లర్‌గా రికార్డు నెలకొల్పింది. మిక్సడ్ డబుల్స్‌లో టాప్ సీడ్ చైనా జోడీ ఫెంగ్, పింగ్‌లు విజేతలుగా నిలువగా.. పురుషుల సింగిల్స్‌లో క్రిస్టో పాపొవ్ (ఫ్రాన్స్) టైటిల్ సాధించాడు. మహిళల డబుల్స్‌లో కిమ్, కాంగ్ (దక్షిణ కొరియా), పురుషుల డబుల్స్‌లో ఫజర్, ఫిక్రి (ఇండోనేషియా) చాంపియన్లుగా అవతరించారు.నువ్వా..నేనా

మహిళల సింగిల్స్ ఫైనల్ హోరాహోరీగా సాగింది. లోకల్ స్టార్ యమగూచి ఈ ఏడాది సింధుపై ఆడిన రెండు మ్యాచుల్లోనూ గెలుపొందింది. సింధు వరుసగా క్వార్టర్స్, సెమీఫైనల్లో ప్రత్యర్థుల వాకోవర్ ఇవ్వటంతో చెమటపట్టకుండా ఫైనల్‌కు చేరుకుంది. రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత సింధు.. టైటిల్ పోరులో సత్తా చాటింది. తొలి గేమ్‌లో 3-0తో మందంజ వేసింది. యమగూచి పుంజుకుని 5-5తో స్కోరు సమం చేసినా సింధు 9-6తో మెరిసింది. విరామ సమయానికి 9-11తో సింధు వెనుకంజ వేసింది. కానీ విరామం తర్వాత సింధు రెచ్చిపోయింది. వరుస పాయింట్లు సాధించింది. 12-12తో స్కోరు సమం చేయటంతో పాటు 16-12, 17-15తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 38 షాట్ల సుదీర్ఘ ర్యాలీలో పైచేయి సాధించిన యమగూచి 17-17తో సమవుజ్జీగా నిలిచింది. కానీ, ఇక్కడ కచ్చితమైన స్మాష్‌లు, క్రాస్ కోర్టు డ్రాప్స్‌తో సింధు వరుసగా నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. తొలి గేమ్‌ను 21-17తో సొంతం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లోనూ సింధు జోరు తగ్గలేదు. యమగూచిపై ఎదురుదాడి చేస్తూ పాయింట్లు సాధించింది. 8-3, 14-7తో ముందంజలోకి దూసుకెళ్లింది. యమగూచి 17-19తో రేసులోకి వచ్చే ప్రయత్నం చేసినా.. సింధు 21-17తో రెండో గేమ్‌తో పాటు జపాన్ ఓపెన్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

# జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం..

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళితే, అకాడమీలో శిక్షణ పొందుతున్న ఒక ఐపీఎస్ ప్రోబేషనర్, తన సహోద్యోగి అయిన ఉదయ్ కృష్ణారెడ్డి తనను కొంతకాలంగా వేధిస్తున్నాడని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు తనకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో పాటు, మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ క్రమంలో జూలై 9న నిందితుడు తనను బలవంతంగా ఒక గదిలోకి లాక్కెళ్లాడని, జుట్టు పట్టుకుని మెడపై కత్తి పెట్టి బెదిరించాడని బాధితురాలు ఆరోపించారు. అంతేకాకుండా, ఆమె ప్రైవేట్ వీడియోలను బలవంతంగా చిత్రీకరించి, ఆమె మొబైల్ ఫోన్ లాక్కుని, ఆ వీడియోలను ఆమె భర్త వాట్సాప్‌కు పంపాడని ఫిర్యాదులో వివరించారు.బాధితురాలి ఫిర్యాదు స్వీకరించిన అత్తాపూర్ పోలీసులు, నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్లు 74, 75, 77, 315(2)తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 66(C) కింద కేసు నమోదు చేశారు.

# తమ్మినేని భూ కబ్జా

**తొలి అక్షరం/శ్రీకాకుళం, జూలై 19 :**

గత వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు చేసిన అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. స్పీకర్‌గా పనిచేసిన వైసీపీ నేత తమ్మినేని సీతారాం, ఆయన కుటుంబ సభ్యులు 4 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని కబ్జా చేశారు. భూ యజమాని బతికుండగానే చనిపోయినట్టుగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించారు. నకిలీ వారసులను చూపి తప్పుడు పత్రాలతో తమ్మినేని కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ వంత పాడారు. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో ఆయన స్పీకర్‌గా ఉన్నప్పుడే జరిగింది. ఇటీవల బాధితుడి ఫిర్యాదుతో కబ్జా బాగోతం వెలుగులోకి వచ్చింది. శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో తమ్మినేని సీతారాం (ఏ6)తో పాటు ఆయన భార్య తమ్మినేని వాణి (ఏ7), కుమారుడు తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ (ఏ5)పై కేసు నమోదు చేశారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 13 మంది ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 8 మందిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. నిందితుల నుంచి నకిలీ రబ్బరు స్టాంపులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తమ్మినేని కుటుంబ సభ్యులతో పాటు మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు ఎస్పీ వెల్లడించారు. తమ్మినేని సీతారాం, తమ్మినేని వాణి, తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ (నాని), ఏ13 బొడ్డేపల్లి అరుణ (ప్రస్తుత హిరమండలం సబ్ రిజిస్ట్రార్), ఏ4 త్రినాథ్ కోసం గాలిస్తున్నామని, త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

ఎస్పీ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం రూరల్ పరిధిలోని చాపురం గ్రామ పంచాయతీ బలగ పరిధిలో సర్వే నంబర్ 35/13లో ఉన్న 84, 85, 86 ప్లాట్లను (900 గజాల స్థలం) అంధవరపు గోవిందరాజులు అనే వ్యక్తి నుంచి కట్టా కనకలింగేశ్వరరావు అనే వ్యక్తి 1988, 1992లో రెండు దఫాలుగా కొనుగోలు చేశారు. లింగేశ్వరరావు కుటుంబం ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడింది. ఆ స్థలం చాలా కాలంగా ఖాళీగా ఉంటోంది. ప్రస్తుతం ఆ స్థలం విలువ రూ.3-4 కోట్లు ఉంటుంది. ఆ ఖాళీ స్థలంపై నిందితుల కన్ను పడింది. కనక లింగేశ్వరరావుకు భూమిని విక్రయించిన అంధవరపు గోవిందరాజుల లింక్ డాక్యుమెంట్‌లను పైకి తీశారు. గోవిందరాజులు బతికి ఉండగానే.. ఆయన చనిపోయినట్లు తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు. వాస్తవానికి గోవిందరాజులుకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే ఒడిశాలోని జయపుర్ ప్రాంతానికి చెందిన అడబాల రజనిని తెరపైకి తెచ్చారు. 'ఏ.రజని'గా రికార్డుల్లో చూపించి గోవిందరాజులకు ఏకైక వారసురాలుగా రెవెన్యూ అధికారుల నుంచి వారసత్వ ధ్రువీకరణ (ఫ్యామిలీ మెంబర్) పత్రాన్ని తయారు చేయించారు. వీటితో తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలను రూపొందించారు. ఆమదాలవలస సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తమ్మినేని సీతారాం కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్‌కు విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ చేయించారు. తమ్మినేని సీతారాంకు చెందిన ఆమదాలవలసలోని ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న నలుగురు లెక్చరర్లను ఇందుకు సాక్షులుగా సంతకం చేయించారు. ఇదంతా 2023లో జరిగింది. ఇటీవల ఆ స్థలానికి ప్రహరీ నిర్మించేందుకు యత్నించగా.. అసలు యజమాని కనకలింగేశ్వరరావు కుమారుడు కట్టా జైకిశోర్ పోలీసులను ఆశ్రయించారు. తమ వద్ద ఉన్న ఒరిజనల్ పత్రాలను పోలీసులకు సమర్పించారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి అసలు గుట్టు రట్టు చేశారు.

# లిస్టు రెడీ..

**మొదటిపేజీ తరువాయి**

సీనియర్లు చెబుతున్నారు. కొత్తగా ఎన్నికైన వారితోపాటు కొందరు సీనియర్ల పనితీరు నిరాశజనకంగా ఉందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆయా ఎమ్మెల్యేలకు చెప్పినా వారు మారడం లేదన్నట్లు అధినేత భావిస్తున్నారు. వాళ్లతో పాటే అందరినీ ముంచేస్తారని ఆందోళన చెందుతున్న చంద్రబాబు 2029 ఎన్నికలకు 1999 ఫార్ములా తీసుకువస్తానని తాజాగా జరిగిన ఎంపీల సమావేశంలో స్పష్టం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. పార్లమెంటరీ పార్టీ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై చర్చ జరిగిందని, కొందరు ఎమ్మెల్యేలు తమ మాట వినడం లేదని సీనియర్ ఎంపీలు చెప్పగా సీఎం ఘాటుగా స్పందించినట్లు చెబుతున్నారు. ాార్శ్రీంశీ =ఞుఃం - భార్యల చేతిలో 554 మంది భర్తలు ఖతం.. కలియుగంలో ఇదో దారుణం ాాఁంజవతీఱంవఎవత్ పార్టీకి మంచి జరిగేలా అందరూ నడుచుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి మొహమాటలకు తావు లేదని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. పార్టీకి నష్టం చేస్తున్న వారికి ఇప్పటికే పలుమార్లు హెచ్చరించామని, ఇకపై అటువంటి మాటలు ఉండవని సీఎం తేల్చిచెప్పారని అంటున్నారు. దీంతో పార్టీలో వివాదాలు, విమర్శలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలకు కౌంట్ డౌన్ మొదలైనట్లేనని వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపై వారికి ఎటువంటి అవకాశం ఇవ్వమని చెప్పడం ద్వారా పార్టీలో ప్రభుత్వంలో ఆయా ఎమ్మెల్యేల ప్రాధాన్యం తగ్గించడమే కాకుండా వారిస్థానంలో ప్రత్యామ్నాయ నేతలను ప్రోత్సహించే పరిస్థితి ఉందని చెబుతున్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం..

**తొలి అక్షరం/జమ్మూ జూలై 19:**

జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలు పూంచ్, రాజౌరీలలో ఆదివారం కురిసిన కుండపోత వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం 12 మంది మరణించారు. ఇంకా పలువురి ఆచూకీ తెలియరాలేదు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది ఇళ్లు, పాఠశాలలు ధ్వంసమవగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

అధికారుల వివరాల ప్రకారం, పూంచ్ జిల్లాలో 9 మంది మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. రాజౌరీ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గల్లంతయ్యారు, ఒకరు గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం ఆర్మీ, పోలీసులు, స్థానిక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్‌లో నష్టం తీవ్రంగా ఉంది.

ఈ రెండు జిల్లాల్లో కలిపి 130కి పైగా ఇళ్లు, 18 పాఠశాలలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పూర్తిగా స్తంభించిపోయింది. వందలాది ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సుమారు 127 కనాల్స్ విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా.విషయం తెలియగానే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తలపెట్టిన తన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హుటాహుటిన జమ్మూకు చేరుకున్నారు. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఇతర రాజకీయ నేతలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

**మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం**

నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు.

అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు.వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

# బిల్లులు పాసయ్యేనా

**మొదటిపేజీ తరువాయి**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కొన్ని గంటల ముందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో గందరగోళం చెలరేగింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీలకు ఆహ్వానం పలకడాన్ని నిరసిస్తూ విపక్ష పార్టీల నేతలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అయితే, ఇది కేవలం సాంకేతిక నిరసన మాత్రమేనని తెలిపి, కొద్ది నిమిషాలకే తిరిగి సమావేశంలో పాల్గొన్నారు.

సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల అజెండాను చర్చించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం మొదలైన వెంటనే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ) సహా పలు విపక్ష పార్టీల నేతలు నిరసనగా బయటకు వెళ్లిపోయారు.

టీఎంసీ నుంచి తిరుగుబాటు చేసిన సుమారు 20 మంది ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరారు. అయితే, ఈ విలీనానికి లోక్‌సభ స్పీకర్ నుంచి అధికారికంగా ఎలాంటి ఆమోదం లభించలేదని, పార్లమెంట్ రికార్డుల్లో వారు ఇంకా టీఎంసీ ఎంపీలుగానే ఉన్నారని విపక్షాలు వాదించాయి. పార్లమెంట్ వెబ్‌సైట్‌లో ఎన్‌సీపీఐ అనే పార్టీయే లేనప్పుడు వారిని ఎలా ఆహ్వానిస్తారని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ప్రశ్నించారు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని విపక్షాలు ఆరోపించాయి.

ఈ పరిణామంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. స్పీకర్ వద్ద గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పార్టీలను ఆహ్వానించడం తమ బాధ్యత అని తెలిపారు. మరోవైపు, తమకు ఆహ్వానం అందడాన్ని ఎన్‌సీపీఐ నేత కకోలి ఘోష్ దస్తిదార్ స్వాగతించారు. ఈ ఘటనతో వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో నీట్ పరీక్షల లీకేజీలు, వ్యవసాయ సమస్యలు, రామాలయ విరాళాల అంశాలను లేవనెత్తాలని విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# ప్రయివేటు యూనివర్సిటీలు ఎందుకు పెట్టారు?

**వాటి లక్ష్యాలు ఏంటి?**

**బోధనా సిబ్బంది విద్యార్హతలు..**

**ఎంట్రన్స్‌కు ఉన్న నిబంధనలేమిటి?**

**ప్రయివేట్ యూనివర్సిటీల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రశ్నలు**

**పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని ఆదేశం**

**సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో యూనివర్సిటీల్లో తనిఖీలు**



**తొలి అక్షరం/ హైదరాబాద్‌జూలై 19:**

పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రయివేటు యూనివర్సిటీల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు, వాటిని ఏర్పాటు చేస్తున్న సంస్థలు/ వ్యక్తుల అసలు లక్ష్యాలు ఏమిటి..? ఆ యూనివర్సిటీల్లో బోధిస్తున్న వారికి ఉన్న విద్యార్హతలు ఏమిటి అనే దానిపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో తన దృష్టికి వచ్చిన అనేక ఫిర్యాదులను పరిశీలించిన సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ప్రయివేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశిం చింది. ప్రయివేట్ యూనివర్సిటీలు ఏకపక్షం గా వ్యవహరిస్తుండడంతో అసలు వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు మొదలు వాటిలో అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయి వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పూర్తి వివరాలతో అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు యూనివర్సిటీల్లో తనిఖీల కోసం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ చైర్మెన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో కన్వీనర్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, సభ్య కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, సభ్యులుగా పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యా కమిషనర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్-సి)లను నియమించింది.

అవసరమైతే ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నియమించుకునే అవ కాశాన్ని కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.

# సర్ పై దృష్టి

**మొదటిపేజీ తరువాయి**

ఆయన తెలిపారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సర్ పై నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్ ప్రక్రియను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 119 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్‌పై 489 సమావేశాలు జరిగాయని సీఎం తెలిపారు. బాగా వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్పటికైనా స్పందించాలని సూచించారు. చైర్మెన్ పదవులు, పార్టీ పోస్టులు కావాలని గాంధీభవన్ చుట్టూ తిరగొద్దని ఆశావహులను కోరారు. అలాంటి వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కొందరు నాయకులు హైదరాబాద్‌లో కూర్చొని పనిచేయడం లేదని ఆయన తప్పుపట్టా రు. సోమవారం పది మంది ఇంచార్జి మంత్రు లు అన్ని జిల్లాల్లో సర్ పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని సీఎం వెల్లడించారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నప్పటికీ ఎంపీలు ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలన్నారు. ఇంచార్జిలుగా వ్యవహరిస్తున్న చోట ఎంపీలు పనిచేయకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పార్టీ పరంగా సర్ ఇంచార్జిలుగా ఉన్నవారు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, చైర్మెన్లు బీఎల్‌ఓల రిపోర్టుల కంటే బీఎల్‌ఏల రిపోర్టులను ఎక్కువగా పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. బీఎల్‌ఓల రిపోర్టుల మీద మాత్రమే ఆధారపడితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పార్టీ పరంగా పని చేస్తున్న బీఎల్‌ఏలను నాయకులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు పూర్తిగా క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే పది రోజులు ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గాల్లో పర్యటించాలనీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు, కార్పొరేషన్ చైర్మెన్లు, సర్ కోసం నియమించిన పార్టీ ఇంచార్జిలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని తేల్చి చెప్పారు.

# హుస్సేన్‌కు గ్లోబల్ ఎక్సలెన్సీ పురస్కారం

● న్యూఢిల్లీలో ఘనంగా అవార్డు ప్రదానం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై19:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కు చెందిన ప్రముఖ సామాజిక వేత్త,హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎక్సలెన్సీ ఫోరం అవార్డు ను అందుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగిన గ్లోబల్ ఎక్సలెన్సీ సమ్మిట్ వేదికగా ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.తొర్రూరు డివిజన్‌కు చెందిన వ్యక్తికి ఈ స్థాయి జాతీయ పురస్కారం దక్కడం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. **మానవ హక్కుల సాధనే లక్ష్యం:** ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ..ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. రాబోయే రోజుల్లో సంస్థను జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేస్తాం.నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ, మానవ హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తాం.ఈ ఆశయ సాధనలో దేశ పౌరులందరి సహాయ సహకారాలు అవసరం. **డాక్టర్ మంగళపల్లి హుస్సేన్** సమాజానికి అంకితభావంతో సేవ చేస్తున్న వారికి ఇలాంటి అవార్డులు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని హుస్సేన్ పేర్కొన్నారు.ఇదే క్రమంలో ప్రపంచవ్యాప్తంగా సామాజిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పలువురు గ్లోబల్ లీడర్లకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ అంతర్జాతీయ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి సామాజిక సేవా నాయకులు, ప్రముఖ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓబీసీ కమిటీ ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న ఈగ మల్లేశం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జులై19:** ఓబీసీ కమిటీ ఆత్మీయ సన్మాన సభలో కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిగా పాల్గొన్నారు.హన్మకొండ పట్టణంలోని మాస్టర్ జీ డిగ్రీ కళాశాలలో కుడా మాజీ చైర్మన్ మరియు ఓబీసీ చైర్మన్ ఎస్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ...సమాజ అభివృద్ధిలో ఓబీసీల పాత్రను కొనియాడారు. అనంతరం ప్రతిష్టాత్మక పదవుల్లో నియమితులైన తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకట నారాయణ, మేర సహకార సంఘాల కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకటరాజం ను శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

● కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై19:** తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.హన్మకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఆల్ ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం 7వ ద్వైవార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు. అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం 2వ సారి జాతీయ అధ్యక్షులుగా బొద్దున వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బొద్దున వెంకటేశ్వర్లు కు ఈగ మల్లేశం శాలువాలతో సత్కరించి సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను సమగ్రంగా పరిశీలించి ఉద్యోగ భద్రత, వేతనాల మెరుగుదల, పదోన్నతుల అవకాశాలు, పని పరిస్థితులు, సంక్షేమ పథకాల అమలు విషయంలో కృషి చేయాలని వారిని కోరారు. అలాగే తపాల ఉద్యోగులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం ను జాతీయ అధ్యక్షులు బొద్దున వెంకటేశ్వర్లు తో పాటు తపాల ఉద్యోగుల సంఘం సభ్యులు గజమాలతో ఘనంగా సత్కరించి, మెమొంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో తపాల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో డ్రంక్ అండ్ డ్రైవ్

- వారాంతంలో 294 మంది పట్టివేత

- కోర్టుల ముందు నిందితులు

-నిబంధనలు ఉల్లంఘిస్తే పదేళ్ల జైలు శిక్ష తప్పదని పోలీసుల హెచ్చరిక

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై19:** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు శని,ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీగా వాహనదారులు పట్టుబడ్డారు. జూలై 12 నుంచి 18వ తేదీ వరకు వారాంతంలో కొనసాగిన ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 294 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లు అధికారులు వెల్లడించారు.వీరందరిపై కేసులు నమోదు చేసి, త్వరలోనే గౌరవ న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టనున్నట్లు ట్రాఫిక్ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఒక ప్రకటనలో తెలిపారు. **టూ వీలర్లదే పైచేయి:** తనిఖీల్లో పట్టుబడిన వాహనాల వివరాలను పరిశీలిస్తే, అత్యధికంగా ద్విచక్ర వాహనదారులే ఉన్నారు. ద్విచక్ర వాహనాలు: 253 ఆటోలు: 11 కార్లు/ఇతర వాహనాలు: 30 **ముగ్గురికి 300 మార్కు దాటిన మద్యం మోతాదు:** పోలీసులు నిర్వహించిన బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో కొందరి రక్తంలో ఆల్కహాల్ శాతం (బీఏసీ)



MALKAJGIRI POLICE COMMISSIONERATE
TRAFFIC ENFORCEMENT – WEEKLY REPORT (12.07.2026 TO 18.07.2026)

A FOCUSED INITIATIVE TO STRENGTHEN ROAD SAFETY AND MAINTAIN UNINTERRUPTED TRAFFIC MOVEMENT

Don't drive under the influence—drive under control.

| S NO | VIOLATION | CHALLANS IMPOSED |
|---|---|---|
| 1 | Cell phone driving | 1254 |
| 2 | Triple riding | 2176 |
| 3 | Over speed | 1462 |
| 4 | Signal jump | 1084 |
| 5 | Wrong side driving | 9339 |
| 6 | Wrong Parking's/ Obstruction of carriage way | 12031 |

DON'T DRINK AND DRIVE

DRUNK & DRIVE CASES

| SNO | POLICE STATION | BOOKED CASES |
|---|---|---|
| 1 | Begumpet Tr.PS | 35 |
| 2 | Trimulgerry Tr.PS | 21 |
| 3 | Gopalapuram Tr.PS | 22 |
| 4 | Alwal Tr.PS | 27 |
| 5 | Malkajgiri Tr.PS | 24 |
| 6 | Jawaharnagar Tr. PS | 17 |
| 7 | Uppal Tr.PS | 24 |
| 8 | Kushaiguda Tr.PS | 29 |
| 9 | Ghatkesar Tr.PS | 07 |
| 10 | L.B Nagar Tr.PS | 36 |
| 11 | Vanasthalipuram Tr.PS | 52 |
| | TOTAL | 294 |

A TOTAL OF (302) DD CASES WERE DISPOSED AND (06) DRUNKEN DRIVE WERE SENT TO JAIL LAST WEEK

CONTACT US: 8712662999 https://malkajgiripolice.telangana.gov.in/ @MKJTRAFFIC

ప్రమాదకర స్థాయిల్లో ఉన్నట్లు తేలింది. 36 ఎంజీ నుంచి 200 ఎంజీ లోపు: 281 మంది 201 ఎంజీ నుంచి 300 ఎంజీ లోపు: 11 మంది 300ఎంజీ కి పైగా అత్యంత ప్రమాదకర స్థాయిలో: ఇద్దరు వాహనదారులు పట్టుబడ్డారు. **కొత్త చట్టం ప్రయోగం..10 ఏళ్ల జైలు:** మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం తీవ్రమైన నేరం. మత్తులో ఉండి ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలకు కారణమైతే.. కొత్త చట్టం భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), 2023 లోని సెక్షన్ 105 (హత్య కాని నేరపూరిత నరహత్య) కింద కఠిన కేసులు నమోదు చేస్తాం. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే నిందితుడికి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూడా పడుతుంది అని డీసీపీ స్పష్టం చేశారు. **కోర్టుల కొరడా: ఆరుగురికి జైలు శిక్ష, పది మందికి సామాజిక సేవ** గత వారం రోజుల్లో (జూలై 12 నుంచి 18 వరకు) నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విచారణలో భాగంగా గౌరవ న్యాయస్థానాలు కఠిన తీర్పులను వెలువరించాయి. గత వారం మొత్తం 302 పాత కేసులు పరిష్కారం కాగా, న్యాయమూర్తులు నిందితులకు విలక్షణమైన శిక్షలు విధించారు: ఆరుగురు నిందితులకు జరిమానాతో పాటు నేరుగా జైలు శిక్ష ఖరారైంది. పది మంది నిందితులకు జరిమానా విధిస్తూనే.. సమాజంలో మార్పు కోసం సామాజిక సేవ చేయాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది. 286 మంది నిందితులకు కేవలం భారీ జరిమానాలు విధించి కోర్టులు హెచ్చరించాయి. మద్యం తాగి వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు అమాయక పాదచారులు, ఇతర వాహనదారుల ప్రాణాలను పణంగా పెట్టవద్దని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# యువతే దేశానికి వెన్నుముక... డ్రగ్స్, బెట్టింగ్, మద్యపానానికి దూరంగా ఉండాలి

## యువత లక్ష్యంతో ముందుకు సాగితేనే సమాజం, దేశం అభివృద్ధి చెందుతుంది : ఈఎల్‌వీ భాస్కర్

**తొలి అక్షరం/చౌటుప్పల్. జులై 19:** యువత డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యపానం వంటి సామాజిక దురలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని, యువతే దేశానికి వెన్నుముక అని ఇ ఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ప్రముఖ సామాజిక సేవకులు ఇ ఎల్‌వీ భాస్కర్ అన్నారు.నేటి సమాజంలో కొంతమంది యువకులు మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యపానం వంటి వ్యసనాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు మరియు సామాజిక సేవ వంటి సత్కార్యాలపై దృష్టి సారించాలని సూచించారు.డ్రగ్స్, బెట్టింగ్ వంటి వ్యసనాలు వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి ఉంచి, మంచి మార్గంలో నడిపించే బాధ్యత తీసుకోవాలని కోరారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువశక్తి సక్రమ దిశలో నడిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఇఎల్‌వీ భాస్కర్ పేర్కొన్నారు. యువత మంచి ఆలోచనలు, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగితే రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఇఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ యువత సంక్షేమం, విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక చైతన్యం కోసం కృషి చేస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాలు, బెట్టింగ్, మద్యపానంపై ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను చైతన్యవంతులను చేయడానికి ఫౌండేషన్ తరఫున ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.చివరగా యువత అందరూ "డ్రగ్స్‌కు నో చెప్పండి... బెట్టింగ్‌కు దూరంగా ఉండండి... మద్యపానాన్ని విడిచిపెట్టండి... మీ కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవండి" అని ఇఎల్‌వీ భాస్కర్ పిలుపునిచ్చారు.




# అమరజీవి నల్లబెల్లి బలరాం ఆశయసాధనకు కృషి కొనసాగిద్దాం

## టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడికి ఘన నివాళులు సీపీఎం సీనియర్ నాయకులు బండారు నరసింహ

**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 19:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు, అమరజీవి నల్లబెల్లి బలరాం రెండవ వర్ధంతి సందర్భంగా ఆదివారం చౌటుప్పల్‌లో సీపీఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బలరాం చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు బండారు నరసింహ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నల్లబెల్లి బలరాం ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి వేలాది మంది విద్యార్థులను క్రమశిక్షణ, విలువలతో తీర్చిదిద్దిన ఆదర్శ ఉపాధ్యాయుడని కొనియాడారు.ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి, వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడిన నాయకుడిగా బలరాం పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో టీఎస్‌యూటీఎఫ్ బలోపేతానికి నల్లబెల్లి బలరాం కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను నేటి తరం ఉపాధ్యాయులు, యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బత్తుల దాసు,



గోపగోని లక్ష్మణ్ గౌడ్, ఎండి ఖయ్యూం, పెరియార్, మహమ్మద్ పాషా, నల్లబెల్లి కిషన్, అనిల్, గంట శంకర్ రెడ్డి, మహేష్, డాక్టర్ నల్లబెల్లి దీప్తి, బలరాం కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# హలో ఉద్యమకారుడా చలో హైదరాబాద్



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 19:** అమర జ్యోతి వేదిక సెక్రటేరియట్ ఆపోజిట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన పోరాటంలో ఎందరో ఆత్మ బలిదానాలు చేసుకొని లాటి దెబ్బలకు భాష్ప వాయువులకు రబ్బరు బుల్లెట్లకు తట్టుకొని కేసుల పాలై జైలు జీవితం గడిపి ఆస్తులను కోల్పోయి వయసు రీత్యా అర్హతలేక నిరుద్యోగులై ఎందరో కుటుంబాలు రోడ్డున పడ్డారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను మర్చిపోయిన ఈ రాష్ట్రంలో ఉద్యమకారుల కోసం సాగుతున్న పోరాటంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి ఇప్పటివరకు అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో చేసిన ఎన్నో పోరాటాలకు ఈ ప్రభుత్వం ఉద్యమకారుల అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చిన విధంగా హైకోర్టు తీర్పు తోడై ప్రభుత్వం ఉద్యమకారుల అంశంపై కేకే కమిటీని ప్రకటించింది తొలి దశ మలి దశ ఉద్యమకారులను గుర్తించడానికి నూతనంగా ఏర్పడిన కేకే కమిటీ సూచనలు సలహాలు చేయ గలరని ఆహ్వానిస్తుంది జూలై 8వ తేదీన ప్రారంభమై ఈనెల 22 వరకు సమీక్ష సమావేశాలు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతున్నాయి ఈ కార్యాచరణలో భాగంగా 20 జూలై న ఉద్యమకారులు అన్ని సంఘాల ఉద్యమ నాయకులు నాయకురాలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలు సలహాలు చేసి ఉద్యమకారులకు కేకే కమిటీ ద్వారా న్యాయం జరగాలని తమ సందేశాలను వినతి పత్రాలను సమర్పించాలని ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమకారుల ఫోరం అండగా ఉండి పోరాడుతుందని జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు

# మండల ఉపసర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడిగా వాంకుడోత్ రాజు నాయక్ ఎన్నిక



**తొలి అక్షరం/చౌటుప్పల్.జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో మండల కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బోదాసు స్వాతి వెంకటేష్ సమక్షంలో జరిగిన సమావేశంలో వాచ్యతండ ఉపసర్పంచ్ వాంకుడోత్ రాజు నాయక్ ను మండల ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజు నాయక్ చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున వాచ్యతండ ఉపసర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఆయనకు ఈ పదవి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వాంకుడోత్ రాజు నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి ఉన్న గౌరవాన్ని, బాధ్యతను కాపాడుకుంటూ మండలంలోని ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వాంకుడోత్ రాజు నాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య**




**తొలి అక్షరం/రామన్నపేట, జూలై 19:** కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక,కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో సీఐటీయూ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ, నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో,వ్యవసాయానికి అవసరమైన మద్దతు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు,గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించడం లేదని వీబీజీరామ్ గా పేరు మార్చి నిర్వీర్యం చేస్తుందని,కూలి రేట్లు పెంచడం వంటి డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం,నిరుద్యోగాన్ని పెంచే విధానాలు అమలు చేయడం, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను నిర్లక్ష్యం చేయడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని విమర్శించారు.ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, యువజనులు, మహిళలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, సహాయ కార్యదర్శి నకిరకంటి రాము, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి గన్నెబోయిన విజయభాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుంద,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు,ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ జిల్లా నాయకులు అప్పం సురేందర్, పల్లె సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వంగాల మారయ్య, నాయకులు ఆవనగంటి నగేష్,నాగటి లక్ష్మణ్,చెన్నుస్వామి,ఉంద్రాతి నర్సింహా,ఆవనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణంలో రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి

**● సుంకరి జంగయ్యగౌడ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చౌటుప్పల్ మున్సిపాలిటి**



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 19:** చౌటుప్పల్ పట్టణంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సుంకర జంగయ్య గౌడ్ సంబంధిత అధికారులను కోరుతున్నారు.పట్టణంలోని ప్రధాన రహదారులు తవ్వి పనులు ప్రారంభించినప్పటికీ, వాటిని సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై గుంతలు, దుమ్ము, బురద కారణంగా వాహనదారులు, పాదచారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ రోడ్లపై అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర సేవలైన అంబులెన్స్‌లు, పాఠశాల బస్సులు, ప్రజా రవాణా వాహనాలు కూడా రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వ్యాపారులు సైతం దుమ్ము, ట్రాఫిక్ సమస్యల కారణంగా నష్టపోతున్నట్లు చెబుతున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే గుర్తించి, యుద్ధప్రాతిపదికన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి, సురక్షితమైన రాకపోకలకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచి, నాణ్యతతో కూడిన రోడ్లను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# తెలంగాణ క్రాంతి దళ్ ఆధ్వర్యంలో మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం

**- రౌండ్ టేబుల్ సమావేశం**

**తొలి అక్షరం/ రామన్నపేట జూలై 19:** 20:07:2026 సోమవారం ఉదయం.1 0:30ని"లకుస్థలం: మల్లిఖార్జున ఫంక్షన్ హాల్ రామన్నపేట ప్రియమైన గ్రామ ప్రజల రా తల్లిదండ్రుల రా మన ఊరు ప్రభుత్వ పాఠశాల మన పిల్లల భవిష్యత్తు కు పునాది పేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మన బడులను కాపాడుకుందాం ఇది మన అందరి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 వేల బడులను మూసివేసే దిశగా ప్రయత్నం చేస్తుంది తక్షణమే మూసివేత దిశ ను వెనుక కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాంమనబడి అభివృద్ధి కోసంపాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలిప్రతి సబ్జెక్టు కు ఒక్క ఉపాధ్యాయులను నియమించాలి ప్రతి ప్రభుత్వ బడుల లో ఆయాలను స్కవెంజర్ లను నియమించాలి .విద్యార్థుల సంఖ్యకు సరిపడే బెంచీ లను డిస్కులు ఏర్పాటు చేయాలి .తగినంత సంఖ్యలో గదులను నిర్మించాలి. శుభ్రమైన త్రాగు నీరు ను ఏర్పాటు చేయాలి. బాలురు బాలికలకు వేరు వేరు మరుగుదొడ్లను నిర్మించాలి. డిజిటల్ బోధనకు టీవీలను కంప్యూటర్లను ఏర్పాటు చేయాలి. ఇంటర్నెట్ స్మార్ట్ క్లాస్ లను సదుపాయాలను కల్పించాలి .పాఠశాల భవన్ భద్రంగా ఉండాలి. ప్రహరీ గోడ గేటు ఉండాలి అగ్ని భద్రత ఏర్పాటు చేయాలి పిల్లల ఆటలు వ్యాయామానికి స్థలం ఉండాలి. ప్రత్యేకమైన వంటగది భోజనం చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలి. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు పచ్చదనం ఉండాలి. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులను పైన పేర్కొన్న వన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, తెలంగాణ క్రాంతి దళ్ డిమాండ్ చేస్తున్నంమన ఊరు బడి మన అందరి బాధ్యతచదువు వెలుగు పంచే ప్రభుత్వ బడులను కాపాడుకుందాంగ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లకోసం అడుగు వేద్దాం రేపటి భవిష్యత్తు తరాల కోసం నిలబడదాంమన బడి మన గర్వం మన పిల్లల భవిష్యత్‌బడి ఉంటేనే ఊరు కి వెలుగు ఉంటుందిమన ఊరు బడి ని భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం తెలంగాణ క్రాంతి దళ్‌వ్యవస్థాపక అధ్యక్షులు ముఖ్య అతిథి:- డా.సంగం రెడ్డి పృథ్వీరాజ్‌రామన్నపేట మండల కమిటీ

# చిన్నారిని ఆశీర్వదించిన సింగనబోయిన .గణేష్ యాదవ్



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 19:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందినసింగణబోయిన సిద్ది -మమత కుమార్తె రుద్విక మొదటి జన్మదిన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసినయువనాయకులు సింగణ బోయిన. గణేష్ యాదవ్‌ఈ కార్యక్రమంలోజిట్టబోయిన వెంకటేష్, సింగణబోయిన దశరథ,సింగణబోయిన వెంకటేష్,సింగణబోయిన రాజు,సింగణబోయిన శ్రీకాంత్, సింగణబోయిన శేఖర్,సింగణబోయిన దినేష్, తుమ్మల శేఖర్,మాధం నాగేష్, శివర్ల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా లయన్ డాక్టర్ పనకంటి. భాస్కరరావు

**కార్యదర్శిగా లయన్ ఎండి ఉస్మాన్**

**ట్రెజరర్ గా లయన్ నరేందర్ రెడ్డి గంట్ల ఎన్నిక**



**తొలి అక్షరం/ రామన్నపేట జూలై 19:** లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట 23 వ వ్యవస్థాపక దినోత్సవం జెపి గార్డెన్లో ఏర్పాటు చేయనైనది 2026- 27 లైన్ స్టిక్ ఇయర్ కు నూతన అధ్యక్షులుగా లయన్ డాక్టర్ భాస్కరరావు పనగంటి కార్యదర్శిగా లయన్ ఎండి ఉస్మాన్ ట్రెజరర్ లయన్ నరేందర్ రెడ్డి గంట్ల నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. వీరినీ లయన్స్ క్లబ్ రామన్నపేట సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నుకున్నారు. ఈ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పూర్వ గవర్నర్ లయన్




మదన్మోహన్ రేపాల వ్యవస్థాపక దినోత్సవ కార్యవర్గానికి ప్రమాణస్వీకరానికి అతిథిగా లయన్ రఘుపతి నేతి నిమ్మల పిచ్చయ్య అలుగువెల్లి కరుణాకర్ రెడ్డి కర్నాటి రమేష్ సంజీవరెడ్డి రవీందర్ రావు జింకల ప్రభాకర్ చాటర్ ప్రెసిడెంట్ లయన్ కృష్ణారెడ్డి యాపాల సిద్ధప్ప నరసింహారెడ్డి గాలయ్య బిక్షం రెడ్డి సురేందర్ రావు శంకర్ అనంతరెడ్డి అనువర్ణాదేవి సూర్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది



# సిరిపురం గ్రామంలో ప్రభుత్వ విప్ పర్యటన



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 19:** తేదీ (20-07-2026) సోమవారం రోజున సిరిపురం గ్రామంలో ఐఐసిటి వారు నిర్మించిన మురుగునీటిని శుద్ధి చేసే ప్లాంటును ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా ఉదయం 8:30 ని:లకు ప్రారంభోత్సవ కార్యక్రమం చేయబడుతుంది కావున సిరిపురం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు అందరు సరైన సమయానికి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము పున్న. జగన్మోహన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

# వేములను సన్మానించిన నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 19:** జనంపల్లి పద్మశాలి సంఘం, అధ్యక్షుడుకి ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియచేశారు రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వనం శ్రీనివాస్ ని, అలాగే స్కిల్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సంగిశెట్టి సుదర్శన్ ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకత్వం సభ్యులందరినీ కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పద్మశాలి సోదరుల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. నూతన అధ్యక్షులకు వారి బాధ్యతల్లో అన్ని విధాలా విజయాలు చేకూరాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ యాదవ్‌కు కప్పల రవికుమార్ గౌడ్ దంపతుల సంఘీభావం

**అగ్రకులాల అహంకార వ్యాఖ్యలు దుర్మార్గం**

**కప్పల రవికుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు**



**తొలి అక్షరం/రామన్నపేట జులై 19:** నిరుపేదల పెన్నిధిగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో నిరంతరం ప్రజల కోసమే శ్రమిస్తూ,ఆకలితో ఉన్న వారికి బుక్కెడు అన్నం పెట్టి అక్కున చేర్చుకునే మాతృమూర్తి, బీసీ యాదవ సామాజిక వర్గ ప్రతినిధి ఈశ్వరమ్మ యాదవ్‌పై కొందరు అగ్రకుల నేతలు చేసిన వ్యాఖ్యలను బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. తెలంగాణలో బీసీలను అవమానపరచడం అగ్రకులా లకు అలవాటుగా మారిందని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కప్పల రవికుమార్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈశ్వరమ్మ యాదవ్‌కు మద్దతుగా కప్పల రవికుమార్ గౌడ్ మరియు వారి ధర్మపత్ని ఆదివారం ఆమెను స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెపై జరిగిన అహంకార పూరిత వ్యాఖ్యలను తప్పుబడుతూ, తామంతా ఆమెకు అండగా ఉంటామని పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కప్పల రవికుమార్ గౌడ్ మాట్లాడుతూపేదల కోసం నిరంతరం ఎండకు ఎండిన వారికి నీడన నిలిచే గుణం ఉన్న ఈశ్వరమ్మ యాదవ్‌పై కుల అహంకారంతో మాట్లాడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని. బీసీ నాయకత్వాన్ని అణచివేయాలని చూస్తే ఊరుకునేది లేదని. సమాజంలో మెజారిటీగా ఉన్న బీసీలను అవమానపరిచేలా ప్రవర్తించే అగ్రకులాల వైఖరిని ఇకపై సహించే ప్రసక్తే లేదని. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే బీసీ సమాజం మొత్తం ఏకమై తగిన గుణపాఠం చెబుతుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు, గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొని ఈశ్వరమ్మ యాదవ్‌కు తమ పూర్తి మద్దతును తెలియజేశారు.

# కబేలాను పునరుద్ధరించాలి: సిపిఎం డిమాండ్




**తొలి అక్షరం/రామన్నపేట జులై 19:** సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు డిమాండ్ ఆదివారం రామన్నపేట పట్టణ కమిటీ సమావేశం బాబు చారి అధ్యక్షతన జరిగిన సమావేశం.లో కందుల హనుమంతు సిపిఎం పట్టణ కార్యదర్శి మునుకుట్ల లెనిన్ .మాట్లాడుతూ గ్రామంలో మేకలను గొర్రెలను ఎవరి ఇంటి ముందు వారు కోయడం ద్వారా వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయడం వలన దుర్గంధం వెదజల్లుతున్నందున ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని మేకల .గొర్రెల మాంసాన్ని ఒకే చోట కోసేందుకు కబేలాను పునరుద్ధరించేందుకు మాంసం మార్కెట్ ఏర్పాటు చేయాలని అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఒకే చోట కోయడం ద్వారా గ్రామ పంచాయితీ ముద్ర వేసిన మేకల గొర్లను మాంసాన్ని విక్రయించాలని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలనివారు కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల కమిటీ సభ్యులు గొరిగే స్వాములు సీనియర్ నాయకులు ఆముద ఆంజనేయులు . పల్లె సత్యం నకిరేకంటి సురేష్ బాబు చారి. పల్లె లింగస్వామిఅప్పం సంతోష్ బొల్లా వెంకన్న కడారి రాములు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నుండి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునికి ఆహ్వానం



**తొలి అక్షరం :వలిగొండ జులై 19:** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నుండి ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామిని సంప్రదింపుల సమావేశంలో పాల్గొనేందుకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆహ్వానం పంపారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన విధానాలు చర్యలపై సమగ్ర నివేదికను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉద్యమంలో వివిధ దశల్లో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులతో కమిటీ సంప్రదింపులు సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా శీలం స్వామిని కమిటీ ఆహ్వానించింది. ఈ ఆహ్వానం వలిగొండ తెలంగాణ ఉద్యమానికి ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు..

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర

**- భారతీయ జనతా పార్టీ నాయకులు ఏల చంద్రశేఖర్**



**తొలి అక్షరం/వలిగొండ, జులై 19:** సోమవారం ఉదయం 10 గంటలకు బొమ్మలరామారం మండలంలో స్థానిక సమస్యల పైన బొమ్మలరామారం మండల శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి శ్రీ అశోక్ గౌడ్ గారు పాదయాత్ర ప్రారంభోత్సవం చేస్తారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1:30 గంటలకు బొమ్మలరామారం మండలంలో నీ చీకటి మామిడి గ్రామం వద్ద ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు గారు హాజరవుతున్నారు. కావున మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల, వివిధ మోర్చాల పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నాం.

# మేధస్సుకు పదును.. గెలుపుకు చిరునామా






**- జాతీయ చెస్ పోటీలకు తెలంగాణ ఆశాకిరణాల ఎంపిక!**

**- ఖమ్మం ఎస్బిఐటి వేదికగా ముగిసిన చదరంగ సంగ్రామం..**

**- జాతీయ స్థాయికి ఎంపికైన నలుగురు చిన్నారులు!**

**తొలి అక్షరం/ఖమ్మం జూలై 19 :** మూడు రోజులుగా నల్లని, తెల్లని గడుల మధ్య.. నిశ్శబ్ద వాతావరణంలో సాగిన ఒక అద్భుతమైన మేధో మథనానికి తెరపడింది. ఖమ్మం నగరంలోని ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా (జూలై 17, 18, 19) జరిగిన అంతర్జాతీయ ఫిడే రేటింగ్, నేషనల్ సెలక్షన్స్ చెస్ పోటీలు ఆదివారం నాటితో అత్యంత ఘనంగా ముగిశాయి. ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 240 మంది బాల చదరంగ నిపుణులు తమ బుద్ధిబలాన్ని ప్రదర్శించారు. **తీవ్ర పోటీ.. అద్భుత ప్రతిభ** గెలుపోటములను పక్కనబెట్టి, కేవలం ఆటపైనే దృష్టి సారించిన పిన్న వయస్కుల ఏకాగ్రత చూసేవారిని ముగ్ధులను చేసింది. ప్రతి ఎత్తులోనూ వ్యూహం, ప్రతి పైకప్పులోనూ ప్రతిభను కనబరుస్తూ సాగిన ఈ టోర్నమెంట్‌లో చివరికి నలుగురు క్రీడాకారులు తమ అసాధారణ ప్రతిభతో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. బి. కృతిక (ప్రథమ స్థానం), జి. శివాంషిక (ద్వితీయ స్థానం),కార్తికేయ సిహెచ్ (తృతీయ స్థానం), ఎ. సాత్విక్ (నాలుగో స్థానం)విజేతలుగా నిలిచిన ఈ నలుగురు చిన్నారులకు రాష్ట్ర చదరంగ సమైక్య పక్షాన రూ. 10,000/- నగదు బహుమతితో పాటు, ఆకర్షణీయమైన ట్రోఫీలు, సర్టిఫికెట్లను ముఖ్య అతిథులు అందజేశారు. **క్రీడా స్ఫూర్తికి సెల్యూట్.. ఆ తల్లిదండ్రుల త్యాగానికి ఇదో అద్భుత కానుక!** "చదరంగం అంటే కేవలం ఆట కాదు.. అదొక నిశ్శబ్ద తపస్సు. గెలిచినప్పుడు పొంగిపోకుండా, ఓడినప్పుడు కృంగిపోకుండా ముందుకు సాగడమే నిజమైన క్రీడా స్ఫూర్తి." ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క బిడ్డ వెనుక వారి తల్లిదండ్రుల కష్టం, నిరంతర ప్రోత్సాహం దాగి ఉన్నాయి. పిల్లల ఆలోచనలకు పదును పెడుతూ, వారిని ఈ స్థాయికి చేర్చిన ఆ తల్లిదండ్రులందరికీ అభినందనలు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కృతిక, శివాంషిక, కార్తికేయ, సాత్విక్‌లకు ప్రత్యేక శుభాకాంక్షలు! మీ చేతుల్లోని ఈ ట్రోఫీలు కేవలం మీ విజయానికి గుర్తులు మాత్రమే కాదు.. దేశవ్యాప్తంగా మీ కీర్తిని చాటబోయే ప్రయాణానికి తొలి అడుగులు. ఆటలో గెలుపోటములు సహజం, కానీ పట్టుదలే మిమ్మల్ని శిఖరాగ్రాన నిలబెడుతుంది. రాబోయే జాతీయ పోటీల్లో కూడా మీ బుద్ధిబలాన్ని ప్రదర్శించి, మన రాష్ట్రానికి, మీ తల్లిదండ్రులకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశిస్తూ... ఆల్ ది బెస్ట్ ఛాంపియన్స్... టోర్నమెంట్ నిర్వాహకులు టి. వీరన్న, పి. శివకృష్ణ ఈ కార్యక్రమంలో ఎస్బిఐటి కాలేజ్ చైర్మన్ గుండాల కృష్ణ, సర్వజ్ఞ, రెజోనెన్స్ పాఠశాలల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు. టోర్నమెంట్ నిర్వాహకులు టి. వీరన్న, పి. శివకృష్ణ, కె. వర్మ, చెస్ అసోసియేషన్ సభ్యులు, ఎస్బిఐటి యాజమాన్యం, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- తెలంగాణ స్టేట్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యాదర్సులు బి.రాజయ్య, ఎస్.బుచ్చిరెడ్డి**




**తొలి అక్షరం/ఖమ్మం జూలై 19 :** విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యాదర్సులు బి.రాజయ్య, ఎస్.బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ... 2013 పిఆర్సీ ఏరియర్స్ పై యాజమాన్యం చెల్లించవలసిన పిఎఫ్ కాంట్రిబ్యూషన్ ను పీఎఫ్ కమిషనర్ ఆఫీస్ కు త్వరగా పంపించాలని కోరారు. టీజీఎస్ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులకు 2017 పిఆర్సి బకాయిలను 9 సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు చెల్లించలేదన్నారు. 2021 పిఆర్సి ని అమలుపరచి విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన 2017, 2021 పిఆర్సి ఎరియర్స్ చెల్లించాలని కోరారు. సూపర్ లగ్జరీ సర్వీసులో విశ్రాంత ఉద్యోగులకు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత ప్రయాణం చేసేందుకు అనుమతించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల వైద్య సదుపాయాలు, మందుల పంపిణీ, మెంబర్షిప్ గతంలో తార్నాక ఆసుపత్రిలో విశ్రాంత ఉద్యోగులకు రెండు నెలలకు సరిపడా మందులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం ఒక నెలకు మాత్రమే ఇస్తుండటం వల్ల వివిధ జిల్లాల నుండి వచ్చే వృద్ధులైన విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలోలాగే ఒకేసారి రెండు నెలలకు మెడిసిన్ ఇచ్చే విధానాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. అన్ని జిల్లాల ఆసుపత్రులలో కూడా అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేటట్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు వివిధ కారణాల వల్ల తార్నాక ఆసుపత్రిలో మెంబర్షిప్ తీసుకోలేకపోయిన విశ్రాంత ఉద్యోగులందరికీ సభ్యత్వం పొందేందుకు మరొక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. ఆర్టీసీలో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు రూ. 30 వేల దహన సంస్కారాల సహాయాన్ని వర్తింపజేయాలన్నారు. ఆర్టీసీలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగి ప్రతి సంవత్సరం ఎస్ఆర్బిసి లైఫ్ సర్టిఫికెట్ను అనారోగ్య రీత్యా మూడు సంవత్సరములు దాటిన వారికి ఈ నెల నుండి లైవ్ సర్టిఫికెట్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. విశ్రాంతి ఉద్యోగులు బయట జిల్లాల నుండి తార్నాక హాస్పిటల్ కు ట్రీట్మెంట్ కోసం వచ్చే సందర్భంలో హైదరాబాద్ హెడ్ క్వార్టర్ లో ఉండవలసి వస్తుందని, వారికి సిబిఎస్ లో గాని, జేబీఎస్ లో గాని ఉన్న రెస్ట్ రూమ్ లో ఫోర్ బెడ్స్ ఇప్పించాలని కోరారు. అసోసియేషన్ రీజనల్ ప్రెసిడెంట్ బివి రావు, రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.లీల, కరీంనగర్ జోనల్ సెక్రటరీ జెజె రత్నం, ఆర్.వి భద్రం తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలు నెరవేరినప్పుడే నిజమైన నివాళి

- ఎక్సైజ్, పర్యాటకం, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖల మంత్రి మంత్రి జూపల్లి
- షాద్ నగర్ నియోజకవర్గంలో నలుగురు అమరవీరుల కుటుంబాలకు రూ 4 లక్షల సాయం
- అమరుల స్తూపమే సాక్ష్యం - ఎమ్మెల్సీ కోదండరాం
- ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల కోసం 20 ఎకరాలు కేటాయిస్తాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మరుగున పడిన అసలైన ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి: వెన్నెల గద్దర్
- "నా బిడ్డ త్యాగం వృథా కాలేదు".. భావోద్వేగానికి గురైన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ
- ఉద్యమకారులకు న్యాయం చేసే ప్రభుత్వం ఇదే - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి
- ఆత్మహత్యలు కాదు.. పోరాటమే పరిష్కారం బిజెపి నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
- అమరవీరుల స్తూపం ఆశయాలకు మార్గదర్శకం - వంగూరి గంగిరెడ్డి
- శంకరన్నకే ఈ గౌరవం దక్కుతుంది - ఉద్యమకారుడు ప్రభాకర్







**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 19:** తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు పూర్తిగా సాకారమైనప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినవారమవుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తెలంగాణ అమరవీరుల స్తూపం ఆవిష్కరణ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులు పవిత్రమైన త్యాగం చేశారని, వారు సాధించాలనుకున్న లక్ష్యాలను పాలకులుగా మనం అమలు చేసినప్పుడే వారి త్యాగాలకు అర్థం ఉంటుందని మంత్రి అన్నారు. శ్రీకాంతాచారి ఆత్మాహుతి తర్వాత తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతమై జాతీయ స్థాయికి చేరుకుందని గుర్తు చేశారు. ప్రపంచం మెచ్చిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పాలనలోనూ ప్రతిబింబించేలా ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ కోసం పెట్టుకున్న ఆశయాలు నెరవేరే వరకు ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని మరువకూడదని పిలుపునిచ్చారు. అదేవిధంగా షాద్ నగర్ లో తెలంగాణ ఉద్యమానికి బలైన నాలుగు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున 4 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందజేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఉద్యమకారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే శంకర్ లు ఘనంగా సన్మానించారు. **అమరుల స్తూపమే సాక్ష్యం – ఎమ్మెల్సీ కోదండరాం**తెలంగాణ చరిత్రను కొందరు వక్రీకరిస్తున్నారని చరిత్ర పై నిందారోపణలు చేస్తున్నారని ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధమని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనైతికంగా జరిగిందంటూ కొందరు అంటున్నారని అలాంటివారు అమరవీరుల స్థూపాన్ని చూడాలన్నారు. స్థూపమే 1200 మంది బలిదానాలకు సాక్ష్యం అన్నారు. తెలంగాణ పోరాటం పూర్తిగా ఆత్మగౌరవ పోరాటమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థూపాన్ని ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఎంతో గుర్తించాలని త్వరలోనే ఉద్యమకారులకు కూడా ప్రభుత్వ నుండి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. **ఉద్యమకారులకు 20 ఎకరాల ఇళ్ల స్థలాలు: ఎమ్మెల్యే శంకర్** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, గత పాలకులు ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గద్దర్ వంటి మహనీయులను అవమానించారని, అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను కూడా పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినా ఉద్యమకారుల సంక్షేమంపై సరైన దృష్టి పెట్టలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గౌరవిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని నిజమైన ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు అందించేందుకు 20 ఎకరాల భూమిని త్వరలో కేటాయించనున్నట్లు సభ వేదికగా ప్రకటించారు. ఉద్యమకారులు ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులు సాధించుకోవాలని సూచించారు. **మరుగున పడిన ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలి: వెన్నెల గద్దర్** రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఉద్యమకారులు గుర్తింపు లేక మరుగున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ చరిత్రను మనమే లిఖించుకోవాలని, తెలంగాణ ఉద్యమంపై సమగ్ర గ్రంథం వెలువడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అడవుల నుంచి సమాజంలోకి వస్తున్న కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. గద్దర్ చూపిన ఆశయాల మార్గంలో తాను కూడా పనిచేస్తానని తెలిపారు. **"నా బిడ్డ త్యాగం వృథా కాలేదు" శంకరమ్మ భావోద్వేగం** మహిళా కమిషన్ సభ్యురాలు, అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ సభలో భావోద్వేగంగా మాట్లాడారు. తన కుమారుడు ప్రాణత్యాగం చేస్తూ "జై తెలంగాణ" నినాదం చేశాడని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచే నాయకులు ప్రతి ఊర్లో ఉండాలని ఆమె కోరారు. తన కుమారుడి త్యాగం వృథా కాలేదని, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు. **ఉద్యమకారులకు గుర్తింపు రావాలి: ప్రతాప్ రెడ్డి** షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభిస్తోందన్నారు. తెలంగాణ కోసం తాను 17 సార్లు ఢిల్లీకి వెళ్లి పోరాడానని గుర్తు చేశారు. అమరవీరులు కలలుగన్న నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.**ఆత్మహత్యలు కాదు.. పోరాటమే మార్గం: శ్రీవర్ధన్ రెడ్డి** బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు బిడ్డల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల సేవలను గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, ఆత్మహత్యలు ఎప్పటికీ శరణ్యం కాదని సూచించారు.**స్తూపం కాదు.. ఆశయాల దీపం: వంగూరి గంగిరెడ్డి** కవి, రచయిత వంగూరి గంగిరెడ్డి మాట్లాడుతూ, షాద్‌నగర్‌లో నిర్మించిన అమరవీరుల స్తూపం కేవలం నిర్మాణం కాదని, అది తెలంగాణ ఆశయాలను తరతరాలకు చాటే ఒక దీపమని అన్నారు. ఉద్యమకారులను గౌరవిస్తూ ఎమ్మెల్యే శంకర్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు.**శంకరన్నకే ఈ గౌరవం దక్కుతుంది: ఉద్యమకారుడు ప్రభాకర్** ఉద్యమకారుడు పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కోదండరాం విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపం నిర్మించిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కే దక్కుతుందని అన్నారు. గద్దర్ తదితర మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం కూడా ప్రశంసనీయమని తెలిపారు.సభ ప్రారంభంలో తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళు లర్పించారు. టీజేఏసీ నాయకులు మూలే జనార్ధన్, కరుణాకర్ నిర్వాహకులుగా వ్యవహరించగా, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిని బలోపేతం చేస్తాం





- -కేంద్రంతో పోరాడి 'తాడిచర్ల 2' సాధించాం
- - కరెంట్ కష్టాలకు చెక్
- - 108 తరహాలోనే 'పవర్ అంబులెన్స్' సేవలు
- - ఎల్ నినో' ముప్పుపై శాస్త్రవేత్తల హెచ్చరికలు
- - ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**తొలి అక్షరం/ఖమ్మం జూలై 19 :** ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్‌ను అందించడమే కాకుండా, తెలంగాణకు మకుటాయమానమైన సింగరేణి సంస్థను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించిన ఆయన, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లిలో మీడియాతో మాట్లాడారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచేలా, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా ప్రభుత్వం సరికొత్త పథకాలతో ముందుకు సాగుతోందని ప్రకటించారు.సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు తీవ్ర నిర్లక్ష్యం చేసిందని డిప్యూటీ సీఎం ధ్వజమెత్తారు. ఉన్న బొగ్గు గనులు ఖాళీ అవుతున్నా.. కొత్త బ్లాకుల కేటాయింపు కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని మండిపడ్డారు. కొత్త గని ఆపరేషన్‌లోకి రావడానికి 5-6 ఏళ్లు పడుతుందని తెలిసి కూడా, గత ప్రభుత్వం కొత్త బ్లాకుల వేలంలో పాల్గొనకుండా కుట్రపూరితంగా వ్యవహరించిందని అన్నారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్ల సింగరేణి ఇప్పుడు ఇబ్బందుల్లో పడిందని విమర్శించారు. సింగరేణి కార్మికుల అకుంఠిత శ్రమ దీక్ష వల్లే సంస్థ బలంగా నిలబడిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత ఫైళ్లన్నీ బయటకు తీసి సింగరేణి హక్కుల కోసం కేంద్రంతో పోరాడామని భట్టి స్పష్టం చేశారు. యూపీఏ ప్రభుత్వం 2013లో తాడిచర్ల 2 బొగ్గు బ్లాక్ ను సింగరేణి కేటాయించిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలకులు పదేళ్లుగా ఆ విషయాన్ని పూర్తిగా పక్కన పడేశారని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా లీజ్ ఇవ్వకుండా అడ్డుపడిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం కేంద్రంతో పోరాడి ఈ బ్లాక్‌ను సాధించామని చెప్పారు. ఒడిశాలో ఉన్న నాని బ్లాక్ పర్మిషన్ల కోసం తానే పర్సనల్‌గా అక్కడికి వెళ్లి ఫారెస్ట్, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్‌లు పూర్తి చేయించానని అన్నారు. గత ప్రభుత్వం వేలానికి వెళ్లకపోవడం వల్లే సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని బొగ్గు గనులను 1/70 చట్టం ప్రకారం గిరిజనులు లేదా ప్రభుత్వ రంగ సంస్థలే చేపట్టాలని ఆయన అనాన్రు. ప్రైవేట్ వేలానికి వ్యతిరేకంగా కేంద్రంతో ఇప్పటికీ న్యాయపోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు.సింగరేణిలో భూములు కోల్పోయిన నిర్వాసితులపై ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ.. భూమితో రైతుకు ఉండే భావోద్వేగ బంధాన్ని గౌరవిస్తూ, మానవతా కోణంలోనే వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.సింగరేణిలో 45 వేల మంది పర్మనెంట్, 35 వేల మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణి కార్మికులకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే రూ. 1 కోటి ఇన్సూరెన్స్ పథకాన్ని తెచ్చామని, అనంతరం దీన్ని విద్యుత్ రంగ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, జన్కో, ట్రాన్స్కో లకూ వర్తింపజేశామన్నారు. ప్రస్తుతం ఈ రక్షణను మరింత పెంచి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే రూ.1.20 కోట్ల ఇన్సూరెన్స్ అందేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు పోడు భూముల పట్టాలు పొందిన గిరిజన రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా, తమ భూముల్లో పసిడి పంటలు పండించుకునేందుకు 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ పథకం కింద వ్యవసాయ అభివృద్ధి కోసం ఉచితంగా సౌర విద్యుత్ అందించడంతో పాటు బోర్ బావులు, పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలను సైతం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వివరించారు. ప్రస్తుతం వర్షాకాలం (జూలై) అయినప్పటికీ వాతావరణంలో వచ్చిన అసాధారణ మార్పుల వల్ల విద్యుత్ వాడకం ఊహించని విధంగా పెరిగిందని భట్టి తెలిపారు. సాధారణంగా ఈ సీజన్‌లో 11,000 మెగావాట్లు ఉండాల్సిన పీక్ డిమాండ్, కేవలం ఒక్క వారం రోజుల్లోనే సడన్‌గా 50శాతం పెరిగి 16,600 మెగావాట్లకు చేరిందని అన్నారు. మిడ్ సమ్మర్‌ను తలపించేలా ఈ డిమాండ్ ఉండటం చరిత్రలో ఎన్నడూ లేదన్నారు.విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా ప్రజలకు ఇబ్బంది కలగకుండా 24 గంటలు పనిచేయాలని అధికా రులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. గతంలో కరెంట్ సమస్యల కోసం సబ్‌స్టేషన్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా 1912 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తెచ్చామ ని అన్నారు. వైద్యారోగ్య శాఖలో 108 తరహాలోనే విద్యుత్ శాఖలో పవర్ అంబులెన్స్ వ్యవస్థను తీసుకొచ్చామని అన్నారు. 1912 కి ఫోన్ చేయగానే.. ట్రాన్స్‌ఫార్మర్, వైర్లు, కట్టర్లు, నిచ్చెన వంటి సామాగ్రి, ఇంజనీర్లు, సిబ్బందితో కూడిన అంబులెన్స్ క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు పూర్తి చేస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వివరించారు. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలవరం కలిగిస్తున్న 'ఎల్ నినో' వాతావరణ ప్రభావం దేశంతో పాటు తెలంగాణపై కూడా పెద్ద ఎత్తున ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఈ తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కేవలం మనుషులకే కాకుండా, అడవుల్లోని వన్యప్రాణులకు, జీవజలానికి తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ ముప్పుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మీడియా మిత్రులు, బాధ్యతాయుత పౌరులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హిట్‌మ్యాన్‌కు అండగా నిలిచిన టీమ్ మేనేజ్‌మెంట్.



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో, క్రీడా వర్గాలలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో జరగబోయే మ్యాచ్‌తో రోహిత్ తన సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలకబోతున్నాడనే వార్తలు అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. అయితే ఈ ఊహాగానాలకు బీసీసీఐ శనివారం ఒక అధికారిక ప్రకటనతో పూర్తిగా అడ్డుకట్ట వేసింది. మీడియాలో వస్తున్న వార్తలన్నీ కేవలం పుకార్లేనని వాటిలో ఎలాంటి వాస్తవం లేదని బోర్డు తేల్చిచెప్పింది. హిట్‌మ్యాన్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్ న్యూస్‌ఈ రిటైర్మెంట్ పుకార్లపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. లార్డ్స్ స్టేడియంలో రోహిత్ శర్మ తన కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడబోతున్నాడనే విషయంపై బోర్డు అంతర్గతంగా ఎలాంటి చర్చలు జరపలేదని ఆయన స్పష్టం చేశారు. అవన్నీ సోషల్ మీడియా సృష్టించిన అబద్ధాలని కొట్టిపారేశారు. టీమిండియా భవిష్యత్తు ప్రణాళికల్లో రోహిత్ శర్మ ఇప్పటికీ అత్యంత కీలకమైన భాగమని, జట్టు వ్యూహాల్లో ఉన్నంత కాలం అతను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతూనే ఉంటాడని సైకియా తేల్చిచెప్పారు. దీంతో హిట్‌మ్యాన్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.ఇంగ్లాండ్ సిరీస్‌లో నెమ్మది ఒచిన రోహిత్ బ్యాటింగ్బీసీసీఐ రిటైర్మెంట్ వార్తలను ఖండించిన మరుసటి రోజే టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కెప్టెన్ రోహిత్‌కు పూర్తి మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో రోహిత్ ఆశించిన స్థాయిలో రాణించలేకపో తున్నాడు. మొదటి రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి అతను కేవలం 37 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మొదటి మ్యాచ్‌లో 21 బంతులు ఎదుర్కొని 11 పరుగులు చేయగా, రెండో మ్యాచ్‌లో 47 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. పరుగులు తక్కువగా చేయడమే కాకుండా, ఈ సిరీస్‌లో అతని స్ట్రైక్ రేట్ కేవలం 54 గా ఉండటం క్రీడా విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

కెప్టెన్ వెనక అండగా నిలిచిన టీమ్ మేనేజ్‌మెంట్రోహిత్ శర్మ ప్రస్తుత బ్యాటింగ్ ఫామ్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మాత్రం హిట్‌మ్యాన్‌పై పూర్తి నమ్మకాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్‌లో కొత్త బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించి, ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కోవడం ఏ బ్యాటర్‌కైనా అంత రోహిత్ శర్మకు అంతర్జాతీయ క్రికెట్‌లో అపారమైన అనుభవం ఉందని, గతంలో కూడా ఇలాంటి ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఫామ్

# ఏటీఎం పిన్‌లో కేవలం నాలుగు నెంబర్లు మాత్రమే ఎందుకుంటాయి..?



బ్యాంక్ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీఒక్కరికీ తప్పనిసరిగా ఏటీఎం కార్డు అనేది ఉంటుంది. అత్యవసరంగా నగదు అవసరమైనప్పుడు సమీపంలోని ఏటీఎంలకు వెళ్లి సులువుగా డెబిట్ కార్డ్ ద్వారా విత్ డ్రా చేసుకుంటాం. ఇక బ్యాలెన్స్ చెకింగ్, నిధులు బదిలీ లాంటివి కూడా ఏటీఎం యంత్రాల ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఇక నగదు డిపాజిట్ చేసేందుకు ప్రత్యేక క్యాష్ డిపాజిట్ మిషన్లు ఉంటాయి. డెబిట్ కార్డు ఉపయోగించి మన అకౌంట్లో సులువుగా డబ్బులు జమ చేయవచ్చు. అయితే ఏటీఎం కార్డు పిన్ నెంబర్ చూస్తే కేవలం నాలుగు నెంబర్లు మాత్రమే ఉంటుంది. నాలుగు నెంబర్లు మాత్రమే ఉండటానికి రీజన్ ఏంటి? దీని వెనుక ఉన్న సీక్రెట్ ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం.

ఏటీఎం ఎవరు అభివృద్ధి చేశారు..?

స్కాట్లాండ్‌కు చెందిన జాన్ షెపర్డ్ బారన్ ప్రపంచంలో తొలిసారిగా ఏటీఎంను అభివృద్ధి చేశారు. 1967 జూన్ 27న లండన్‌లోని ఎన్‌ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న బార్‌క్లేస్ బ్యాంక్‌లో తొలి ఏటీఎంను తయారుచేశారు. ఒకరోజుబ్యాంకు మూసి ఉండటంతో ఆయన డబ్బులు తీసుకోలేకపోయారు. ఒకరోజు చాక్లెట్లు అమ్మే ఒక వెండింగ్ మెషీన్‌ను చూశారు. దీంతో అప్పుడు దాని తరహాలోనే పనిచేస్తే ఏటీఎం మెషీన్ ఆలోచన వచ్చింది. ఆ తర్వాత కొన్నిరోజులు కష్టపడి షెపర్డ్ బారన్ ాావీ మెషీన్ తయారుచేశాడు. ఆ తర్వాత సెక్యూరిటీ కోసం ఓ ్రా×చీ నెంబర్‌ను క్రియేట్ చేశాడు. షెపర్డ్ బారన్ సంఖ్యలు ఎంత ఎక్కువగా ఉంటే ్రా×చీ అంత బలంగా ఉంటుందని అనుకున్నాడు. దీనిని గుర్తు పెట్టుకోవడం కష్టంగా ఉంటుంది గనుక మోసాలు జరగవని భావించాడు.

నాలుగు అంకెల పిన్ నెంబర్ ఎందుకు..?

ఒకరోజు తన భార్య కారోలిన్‌కు షెపర్డ్ బారన్ ఆరు అంకెల పిన్ నెంబర్ చెప్పాడు. కానీ ఆమె గుర్తించుకోలేకపోయింది. కేవలం నాలుగు అంకెలు మాత్రమే గుర్తుంచుకున్న ఆమె.. ఆ తర్వాత రెండు నెంబర్లను చెప్పలేకపోయింది. ఇది గమనించిన ఆయన.. పిన్ నంబర్‌ను 4 అంకెలుగా మార్చాడు. షెపర్డ్ బారన్ తీసుకున్న ఈ నిర్ణయం బ్యాంకింగ్ రంగానికి ఎంతో విలువైనదిగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ఏటీఎం యంత్రాలకు నాలుగు అంకెల పిన్ నెంబర్ ఉపయోగిస్తున్నారు. అయితే నాలుగు అంకెల పిన్ నెంబర్ వల్ల మోసాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ.. గుర్తుంచుకోవడానికి సులభంగా ఉంటుంది. అయితే ఏటీఎంలో మూడుసార్లు తప్పు పిన్ నమోదు చేస్తే ఆటోమేటిక్‌గా కార్డు బ్లాక్ అవుతుంది. అందువల్ల నాలుగు అంకెల పిన్ సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. నాలుగు అంకెల పిన్ నెంబర్ వెనుక ఉన్న అసలు రీజన్ ఇదేనని చెప్పవచ్చు.

# ఆదాయపు పన్ను సెక్షన్ 245 నోటీసు ఎందుకు వస్తుంది? మీ రీఫండ్ ఆగిపోతుందా?




మీకు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 245 కింద నోటీసు అందినట్లయితే మీరు తప్పనిసరిగా ఏదైనా తప్పు చేశారని దాని అర్థం కాదు. వాస్తవానికి గత ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను సర్దుబాటు చేయడానికి, ఆదాయపు పన్ను శాఖ మీ ప్రస్తుత సంవత్సరపు పన్ను వాపసు నుండి కొంత డబ్బును తగ్గించాలని కోరుకుంటోందని మాత్రమే ఈ సమాచారం సూచిస్తుంది. అందుకే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ నోటీసును ఎప్పుడు, ఎందుకు జారీ చేస్తారు? దానికి ఎలా స్పందించాలి అనే విషయాలను సిఏ సంతోష్ మిశ్రా సులభంగా వివరించారు.ఈ నోటీసు ఏమిటి? ఇది ఎందుకు వస్తుంది?

ప్రస్తుత అసెస్మెంట్ సంవత్సరానికి మీకు రీఫండ్ రాబోతోందని, కానీ అంతకుముందు ఏదేని ఆర్థిక సంవత్సరం నుండి మీకు చెల్లించని పన్ను బకాయిలు కూడా ఉన్నాయని డిపార్ట్‌మెంట్‌కు తెలిసినప్పుడు, సెక్షన్ 245 కింద ఈ నోటీసు జారీ చేస్తారు.సిఏ సంతోష్ మిశ్రా ఒక ఉదాహరణతో వివరిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మీకు రూ. 12,000 రీఫండ్ రావాల్సి ఉందనుకుందాం . కానీ, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ట్యాక్స్ క్రెడిట్స్‌లో తేడా రావడం వల్ల లేదా పన్ను చెల్లింపులో డిఫాల్ట్ అవ్వడం వల్ల, మీరు రూ. 8,000 పన్ను బకాయి పడ్డారు. అటువంటి సందర్భంలో ఈ బకాయి మొత్తాన్ని మీ రీఫండ్ నుండి తీసివేయడానికి డిపార్ట్‌మెంట్ సెక్షన్ 245 కింద ఒక ప్రతిపాదనను పంపుతుంది. ఫలితంగా మీకు రూ. 12,000కు బదులుగా కేవలం రూ. 4,000 నికర రీఫండ్ మాత్రమే లభిస్తుంది.అసలు బంగారం ధర ఇంకా తగ్గుతుందా? పెరుగుతుందా? తాజా రేట్ల వివరాలుఅలాగే ఈ సర్దుబాటు చేసే ముందు మీకు ముందుగానే తెలియజేయడం శాఖకు తప్పనిసరి. సాధారణంగా పన్ను చెల్లింపుదారులు ఈ నోటీసు అందిన 30 రోజులలోపు స్పందించాల్సి ఉంటుంది. ఈ వ్యవధిలోగా ఎటువంటి స్పందన రాకపోతే శాఖ ఎటువంటి ఆటంకం లేకుండా మీ వాపసు మొత్తాన్ని సర్దుబాటు చేయగలదని అన్నారు.మీ బకాయి పన్నును ఎక్కడ తనిఖీ చేసుకోవాలి?

మీరు ఎంత పన్ను చెల్లించాలో తెలుసుకోవాలనుకుంటే, పూర్తి సమాచారం ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది.ముందుగా పోర్టల్‌లో మీ ఖాతాకు లాగిన్ అవ్వండి. ఆ తర్వాత, 'పెండింగ్ యాక్షన్స్' ఎంపికకు వెళ్లండి.

'బకాయి ఉన్న డిమాండ్‌కు ప్రతిస్పందన'పై క్లిక్ చేయండి. మీకు బకాయి ఉన్న అన్ని పన్ను డిమాండ్‌ల జాబితా కనిపిస్తుంది.

ఇక్కడ నుండి మీరు పాత, కొత్త సెక్షన్ 245 నోటీసులను చూడవచ్చు లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఛీ.. ఇదేం వరల్డ్ కప్ ఫార్మాట్! ఐసీసీపై కెప్టెన్ల మండిపాటు



2027 వన్డే వరల్డ్ కప్ కోసం ప్రకటించిన కొత్త ఫార్మాట్‌పై అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా అసోసియేట్ దేశాల కెప్టెన్లు, పలువురు అంతర్జాతీయ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ చిన్న జట్ల అవకాశాలను గణనీయంగా తగ్గిస్తోందని ఆరోపిస్తున్నారు. ప్రపంచ క్రికెటర్ల సంఘం (ఔజూా) ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించిన వారు, ప్రపంచ క్రికెట్ అభివృద్ధి లక్ష్యాలకు ఈ నిర్ణయం విరుద్ధమని పేర్కొన్నారు. ఐసీసీ ఆమోదించిన కొత్త ఫార్మాట్ ప్రకారం.. అర్హత సాధించిన జట్లలో అత్యల్ప ర్యాంకులో ఉన్న మూడు జట్లు ముందుగా ప్రత్యేక సూపర్ సిరీస్ ఆడాల్సి ఉంటుంది. ఆ సిరీస్‌లో విజేతగా నిలిచిన ఒకే ఒక్క జట్టుకు మాత్రమే ప్రధాన 12 జట్ల ప్రపంచకప్‌లో స్థానం లభిస్తుంది. అనంతరం టోర్నమెంట్ సూపర్-7 దశలోకి ప్రవేశిస్తుంది. ఈ మార్పు వల్ల అసోసియేట్ దేశాలకు ప్రపంచకప్‌లో పోటీ పడే అవకాశాలు మరింత కష్టతరమవుతాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ఈ నిర్ణయాన్ని అత్యంత నిరాశపరిచేదిగా అభివర్ణించారు. ఒక దేశం ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సంవత్సరాల పాటు ప్రణాళిక, పెట్టుబడి, కృషి చేస్తుందని, చివరకు అవకాశాలను తగ్గించే విధంగా నిబంధనలు మార్చడం సరైంది కాదన్నారు. ప్రపంచ క్రికెట్‌ను విస్తరించాలని ఐసీసీ చెబుతుంటే, చిన్న దేశాలకు ప్రపంచ వేదికపై అవకాశాలను తగ్గించడం ఆ లక్ష్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రపంచ క్రికెట్ నిజంగా అభివృద్ధి చెందాలంటే అవకాశాలు తగ్గించడం కాకుండా పెంచాలని ఆయన స్పష్టం చేశారు.నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ మాట్లాడుతూ.. అసోసియేట్ దేశాల ఆటగాళ్లకు వన్డే ప్రపంచకప్ అనేది కేవలం ఒక టోర్నమెంట్ కాదని, వారి కెరీర్‌లకు కేంద్రబిందువని అన్నారు. అత్యున్నత స్థాయిలో పోటీ పడే అవకాశం లభిస్తేనే చిన్న దేశాల్లో క్రికెట్ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ కూడా అసోసియేట్ దేశాలు ప్రపంచ స్థాయి టోర్నమెంట్లకు ప్రత్యేక ఆకర్షణ తీసుకొస్తాయని అన్నారు. ఇటీవల జరిగిన ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో చిన్న

# బంగారం ధరల్లో ఊహించని మార్పులు



గత కొంత కాలం నుంచి బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో దూసుకెళ్లిన పసిడి ధరలు.. తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇరాన్ -- అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులతో బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇదిలాఉంటే.. శనివారం ఒక్కరోజే పది గ్రాముల స్వచ్ఛమైన బంగారంపై రూ.760 మేర ధర పెరిగింది. జులై 19 ఆదివారం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ.1,43,290 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాముల ధర రూ.1,31,350 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,30,000 లు గా కొనసాగుతోంది.

అయితే.. ప్రాంతా వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,31,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,35,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,43,440, 22 క్యారెట్ల ధర రూ.1,31,450 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల ధర రూ.1,31,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.143,290, 22 క్యారెట్ల ధర రూ.1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,35,000 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల ధర రూ.1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.


# భారత్ తరపున టీ20ల్లో అరంగేట్రం చేసిన టాప్ 5

అత్యంత పిన్న వయస్కులైన ఆటగాళ్లు వీరే ఐపీఎల్ ఎంతో మంది యువ ఆటగాళ్లకు టీమిండియా తరఫున అంతర్జాతీయ టీ20ల్లో ఆడేందుకు అద్భుతమైన అవకాశాలను కల్పించింది. అయితే బ్లూ జెర్సీ వేసుకుని తన మొదటి మ్యాచ్ ఆడకముందే సోషల్ మీడియా నుంచి క్రికెట్ పండితుల వరకు అందరి దృష్టిని ఆకర్షించిన వండర్ కిడ్ ఎవరైనా ఉన్నారా అంటే.. దానికి సమాధానం ఒక్కరే, తనే వైభవ్ సూర్యవంశీ. ఎప్పుడెప్పుడా అని అందరూ ఎదురుచూస్తున్న ఈ 15 ఏళ్ల యువ బ్యాటింగ్ సంచలనం ఎట్టకేలకు అంతర్జాతీయ క్రికెట్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ 2026 సీజన్ లో తన అద్భుతమైన ఆటతీరుతో దుమ్మురేపినందుకు గాను, ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లే భారత టీ20 జట్టులో ఈ చిన్నారికి చోటు లభించింది. సరికొత్త చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ఖచ్చితంగా 15 సంవత్సరాల 99 రోజుల వయస్సులోనే వైభవ్ సూర్యవంశీ టీమిండియా తరఫున టీ20 ఇంటర్నేషనల్స్ ఆడి, భారతదేశం తరఫున ఈ ఫార్మాట్‌లో ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డులకెక్కాడు. 2026, జూలై 4న ఇంగ్లాండ్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరిగిన మ్యాచ్ ద్వారా ఆయన ఈ చారిత్రాత్మక అరంగేట్రం చేశాడు. ఈ క్రమంలో పురుషుల క్రికెట్‌తో పాటు ఓవరాల్ జాతీయ రికార్డులను కూడా వైభవ్ తిరగరాశాడు. అన్ని




ఫార్మాట్లలో కలిపి అత్యంత పిన్న వయసులోనే అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన పురుష ఆటగాడిగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 36 ఏళ్ల నాటి రికార్డును ఈ బీహార్ కుర్రాడు బద్దలు కొట్టడం విశేషం. అయితే, తన తొలి మ్యాచ్ లో వైభవ్ సాధారణ ఆరంభాన్ని మాత్రమే అందుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ రెండో టీ20 మ్యాచ్‌లో 10 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 14 పరుగులు చేశాడు. ఈ చిన్న ఇన్నింగ్స్‌లో రెండు భారీ సిక్సర్లు బాది తన పవర్ ఏంటో చూపించినప్పటికీ, ఆ తర్వాత క్రీజ్ వదిలి ముందుకు వచ్చి షాట్ ఆడబోయి స్టంప్ అవుట్‌గా వెనుదిరిగాడు.భారత్ తరఫున టీ20ల్లో అరంగేట్రం చేసిన టాప్ 5 అత్యంత పిన్న వయస్కులు వీళ్లేభారత క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు అత్యంత తక్కువ వయసులోనే టీ20 లలో అరంగేట్రం చేసిన టాప్ 5 ఆటగాళ్ల జాబితాను ఒకసారి పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. ఈ లిస్టులో ప్రస్తుత స్టార్ ప్లేయర్ల నుంచి సీనియర్ బౌలర్ల వరకు ఎందరో ఉన్నారు.రాహుల్ చాహర్ (20 సంవత్సరాల 2 రోజులు):రాజస్థాన్‌కు చెందిన లెగ్ స్పిన్నర్ రాహుల్ చాహర్ 2019, ఆగస్టు 6న వెస్టిండీస్‌తో ప్రావిడెన్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ ద్వారా తన 20వ పుట్టినరోజు జరిగిన రెండు రోజులకే టీ20ల్లోకి అడుగుపెట్టాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టు తరఫున టైటిల్ గెలిచిన సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేయడంతో ఇతనికి జాతీయ జట్టులో అవకాశం దక్కింది.


# చరణ్ సినిమా కోసం సుకుమార్ మాస్టర్ ప్లాన్.



రామ్ చరణ్ ఇటీవల నటించిన పెద్ది సినిమా భారీ వసూళ్లతో సక్సెస్ అందుకుంది. దీంతో సుకుమార్ డైరెక్షన్‌లో రానున్న చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ క్రమంలో కథను మలుపు తిప్పే ఒక ప్రత్యేకమైన పాత్ర కోసం చిత్ర యూనిట్ స్టార్ హీరోయిన్‌ను సంప్రదించినట్టు వార్తలు వస్తున్నాయి.భారీ అంచనాలుచిత్ర పరిశ్రమలో కొన్ని కాంబినేషన్లకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. గతంలో టాలీవుడ్‌ను షేక్ చేసిన 'రంగస్థలం' కాంబో రామ్ చరణ్, సుకుమార్ మళ్లీ కలిసి సినిమా చేస్తున్న 'ఆర్‌సీ17'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సుకుమార్ సినిమాల్లోని క్యారెక్టరైజేషన్లు ఎంత బలంగా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కేవలం హీరో హీరోయిన్ల క్యారెక్టర్లకే పరిమితం కాకుండా, కథను నడిపించే ఇతర పాత్రలను కూడా ఎంతో పవర్‌ఫుల్‌గా తీర్చిదిద్దుతారు. ఇప్పుడు 'ఆర్‌సీ17' విషయంలోనూ అదే మేజిక్ చేస్తారని అభిమానులు భావిస్తున్నారు.పవర్‌ఫుల్ రోల్‌లో..ప్రస్తుతం సినీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో ఒక కీలకమైన, కథను మలుపు తిప్పే పాత్ర కోసం లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. ఇందులో ఆమె సాధారణ పాత్రలో కాకుండా, విలక్షణమైన శైలితో పవర్‌ఫుల్ రోల్‌లో మెరవనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తయినట్లు, దర్శకుడు సుకుమార్ చివరి మార్పుల కోసం అమెరికా వెళ్లినట్లు ఇండస్ట్రీ టాక్. కథలో నయనతార పాత్ర చిత్రణ అద్భుతంగా కుదిరిందని, అందుకే ఆమె అయితేనే ఆ క్యారెక్టర్‌కు పూర్తి న్యాయం జరుగుతుందని చిత్ర బృందం భావిస్తోందట.మెగాస్టార్ తర్వాత..ఇటీవల మెగాస్టార్ చిరంజీవి సరసన నటించి భారీ విజయాన్ని అందుకున్న నయనతార, ఇప్పుడు కొడుకు రామ్ చరణ్ చిత్రంలో ఒక ప్రత్యేక పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఈ సినిమా రేంజ్ పాన్-ఇండియా స్థాయికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. నయనతార కేవలం గ్లామర్ పాత్రల వైపు మొగ్గు చూపరు. కథలో ప్రాధాన్యత ఉండి, తన నటనకు స్కోప్ ఉంటేనే ప్రాజెక్టులకు ఓకే చెప్తారు.

# జాతీయ అవార్డుల్లో మెరిసిన తెలుగు సినిమా.

జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా మెరిసింది. ఏకంగా 7 అవార్డులను సాధించింది. ఈ ఏడాది జాతీయ స్థాయిలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ తన సత్తా చాటుతూ పలు విభాగాలలో అవార్డులను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ విజేతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో తెలుగు సినిమా ఇంత అద్భుతంగా రాణించడం చూడటం ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన ట్వీట్ చేశారు. "72వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు. జాతీయ వేదికపై తెలుగు సినిమా ఇంత అద్భుతంగా రాణించడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందంటూ" ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. చిత్రాల వారీగా అవార్డులు గెలుచుకున్న టీమ్స్ అందరినీ ఆయన పేరుపేరునా అభినందించారు.ఎన్టీఆర్ అభినందనలు అందుకున్న చిత్రాలు ఇవే.బెస్ట్ పాపులర్ మూవీ అవార్డు గెలుచుకున్న కల్కి 2898 ఏఢీ చిత్రానికి గానూ దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు స్వప్న దత్, ప్రియాంక దత్, చిత్ర బృందానికి తారక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పుష్ప 2 చిత్రానికి గాను క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, చిత్ర బృందానికి ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చిత్రానికి సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డును దక్కించుకున్నారు. చిన్న చిత్రంగా వచ్చి పెద్ద విజయం సాధించిన కమిటీ కుర్రోళ్లు సినిమా నిర్మించిన నిహారిక కొణిదెల, దర్శకుడు యదు వంశీలతో పాటు పూర్తి చిత్ర యూనిట్‌కు తారక్ శుభాకాంక్షలు అందజేశారు. ఈ చిత్రం ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. ఫీల్ గుడ్ ఎమోషన్స్‌తో అలరించిన 35 చిన్న కథ కాదు చిత్ర బృందం కూడా జాతీయ స్థాయిలో రెండు అవార్డులను గెలుచుకోవడంపై ఎన్టీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.వెంకీ అట్లూరికి స్పెషల్ విషెస్



# త్రిష ఆ పని చేస్తే సినిమా సూపర్ హిట్టే.



స్టార్ హీరోయిన్ త్రిష సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. కోలీవుడ్ స్టార్ హీరోస్ బ్లాక్ బస్టర్ మూవీస్‌లో ఆమె భాగం కావడమే ఇందుకు కారణం. ఇందుకు సంబంధించి ఓ అభిమాని చేసిన పోస్ట్ వైరల్ కాగా... దాన్ని త్రిష కూడా తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. వివరాల్లోకి వెళితే.. సూర్య హీరోగా నటించిన కరుప్పు (తెలుగులో వీరభద్రుడు) సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. మే 15న రిలీజైన ఈ సినిమా ఇప్పటికే రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. అంతేకాదు సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అంతకు ముందు స్టార్ హీరోస్ అజిత్, విజయ్ ల కెరీర్‌లోనేనే అత్యధిక వసూళు సాధించిన మూవీస్‌లో త్రిషనే హీరోయిన్ గా చేసింది. విజయ్, త్రిషల కాంబినేషన్ లో వచ్చిన లియో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించింది. ఇప్పటివరకు విజయ్ కెరీర్ లోనే ఇదే బిగ్గెస్ట్ హిట్. అలాగే అజిత్, త్రిషలు హీరో, హీరోయిన్లుగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ కూడా భారీ వసూళ్లను రాబట్టింది. ఇది కూడా అజిత్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్. ఇప్పుడు కరుప్పు కూడా సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇందులో లాయర్‌గా ప్రీతి పాత్రలో త్రిష మెప్పించింది..

# సాయి పల్లవి ఆ సూపర్ హిట్ సినిమాను మిస్ చేసుకుందా




లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి.. ఈ అందాల భామలు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రేజే వేరు. స్టార్ హీరోలకు సమానంగా ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది సాయి పల్లవి. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. స్కిన్ షోకు దూరంగా ఉంటూ ప్రేక్షకుల మనసులను దోచేసింది సాయి పల్లవి. ఇప్పుడున్న హీరోయిన్స్ అందరూ గ్లామర్ షోతో ఆకట్టుకుంటున్నారు.. కానీ సాయి పల్లవి అలాంటి వాటి జోలికి పోకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేసుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కుర్రాలందరూ సాయి పల్లవి లాంటి లవర్ మనకు ఉండాలని అనుకుంటుంటారు. మలయాళం ప్రేమమ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది ఫస్ట్ మూవీతోనే ఓ రేంజ్ ఫాలోయింగ్ సంపాదించుకుంది.అంతకు ముందు పలు చిత్రాల్లో సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. తెలుగుతో పాటు తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది సాయి పల్లవి. తెలుగులో చివరగా తండేల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ భామ.. ఇప్పుడు హిందీలో రామాయణం చిత్రంలో నటిస్తుంది. ఇందులో రణభీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా.. సీత పాహిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది సాయి తలో సాయి పల్లవి కనిపించనుంది.ఇదిలా ఉంటే సాయి పల్లవి ఓ క్రేజీ సినిమా ఆఫర్ ను మిస్ చేసుకుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఆ సినిమా ఎదో కాదు విజయ్ దేవరకొండ హీరోగా నటించిన డియర్ కామ్రేడ్. విజయ్, రష్మిక జంటగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా చాలా మంది ఫేవరెట్ మూవీ. అయితే ఈ సినిమాలో ముందుగా హీరోయిన్ గా సాయి పల్లవిని ఎంపిక చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# అమ్మ పాదాలను బంగారంతో చేయించి పెట్టుకున్న ఏకైక హీరో.



నటుడు నరేశ్, తన తల్లి, తెలుగు సినిమా చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ నటి, దర్శకురాలు విజయ నిర్మల స్మృతిని శాశ్వతంగా నిలిపి ఉంచేందుకు ఒక అపురూపమైన కార్యాన్ని చేపట్టారు. ఆమె మరణానంతరం, తన మిత్రుడు వికాస్ ఇచ్చిన ఆలోచన మేరకు, ఆమె పాదాల మౌల్డ్‌ను సేకరించి బంగారంతో తయారు చేయించారు. ఈ బంగారు పాదాలను తన ఇంట్లో ప్రత్యేకంగా ప్రతిష్ఠించి, నిత్యం పూజిస్తూ, తల్లికి తన ప్రేమను, కృతజ్ఞతను చాటుకుంటున్నారు. నరేశ్ దృష్టిలో ఇవి కేవలం జ్ఞాపకాలు కావు, తన జీవితానికి రెండు బలమైన స్తంభాలు అని అన్నారు. వాటిని ప్రతి ఉదయం దర్శించడం వల్ల తనకు అపరిమితమైన ధైర్యం, ప్రేరణ లభిస్తాయని ఆయన అన్నారు. విజయ నిర్మల కేవలం తన పాదాల ద్వారానే కాకుండా, ఆమె జీవించిన విధానం ద్వారా, ఆమె అలవాట్లు, ఆకాంక్షల ద్వారా కూడా తన ఇంట్లోనే నిత్యం సజీవంగా ఉన్నారని నరేశ్ బలంగా నమ్ముతున్నాని అన్నారు. తన తల్లికి ఇష్టమైన పిల్లితో.. ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం కూడా ఆ పిల్లి ఆమె ఫోటో కింద పడుకుంటూ, ఆమె గ్లాసులో నీరు తాగేదని, చివరికి మరణించిన తర్వాత ఆమె విగ్రహం వెనుకనే పూడ్చి పెట్టామని నరేశ్ వెల్లడించారు. ఈ అనుభవాలు ఆమె స్ఫూర్తి ఇంట్లో నిండి ఉందని నరేశ్ నమ్మకాన్ని బలపరుస్తాయని తెలిపారు. విజయ నిర్మల కేవలం తన పాదాల ద్వారానే కాకుండా, ఆమె జీవించిన విధానం ద్వారా, ఆమె అలవాట్లు, ఆకాంక్షల ద్వారా కూడా తన ఇంట్లోనే నిత్యం సజీవంగా ఉన్నారని నరేశ్ బలంగా నమ్ముతున్నాని అన్నారు. తన తల్లికి ఇష్టమైన పిల్లితో.. ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం కూడా ఆ పిల్లి ఆమె ఫోటో కింద పడుకుంటూ, ఆమె గ్లాసులో నీరు తాగేదని, చివరికి మరణించిన తర్వాత ఆమె విగ్రహం వెనుకనే పూడ్చి పెట్టామని నరేశ్ వెల్లడించారు. ఈ అనుభవాలు ఆమె స్ఫూర్తి ఇంట్లో నిండి ఉందని నరేశ్ నమ్మకాన్ని బలపరుస్తాయని తెలిపారు. అందుకే, తన తల్లి జీవించి ఉన్నప్పుడు ఆచరించిన దినచర్యను ఇప్పటికీ అదే విధంగా కొనసాగిస్తున్నానని అన్నారు. ప్రతిరోజూ ఉదయం ఆమెకు బెడ్ కాఫీ, అల్పాహారం (చెన్న మసాలా, పూరి, ఉప్మా వంటివి), మధ్యాహ్న భోజనం, సాయంత్రం కాఫీ, రాత్రి భోజనం ఆమెకు ఇష్టమైన మెనూ ప్రకారమే సిద్ధం చేస్తారు. ఇంట్లో ఆమె వాడిన వస్తువులు, అలంకరణలలో ఎలాంటి మార్పు చేయలేదని, ఆమెకు ఎంతో నచ్చిన మహేశ్ బాబు ఫోటోను కూడా ఆమె సూచన మేరకు అలాగే ఉంచారని నరేశ్ వివరించారు.
అందుకే, తన తల్లి జీవించి ఉన్నప్పుడు ఆచరించిన దినచర్యను ఇప్పటికీ అదే విధంగా కొనసాగిస్తున్నానని అన్నారు.

# సినిమా ఇండస్ట్రీలో అతనే నా ఫ్రెండ్.. వచ్చే జన్మలో అలా పుట్టాలని ఉంది



ప్రముఖ నటుడు సయాజీ షిండే ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. ఒకప్పుడు ఆయన సినిమాలు వరుసగా విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకునేవి. ఈ మధ్యకాలంలో ఆయన పెద్దగా కనిపించడం లేదు. తెలుగుతో పాటు మరాఠి సినిమాల్లోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సాయాజీ షిండే. కాగా గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన సినీ జీవితం, వ్యక్తిగత జీవితం, రాఖీ సినిమా అనుభవాలతో పాటు అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. హాస్యనటుడు అలీతో తనకున్న సన్నిహిత అనుబంధాన్ని వివరిస్తూ, ఇద్దరి పోరాటాలు, జీవిత అనుభవాలు, కష్టతరమైన రోజులు, ప్రస్తుతం పొందిన స్థానం గురించి తరచుగా మాట్లాడుకునేవారమని తెలిపారు. అలీతో తన కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఎప్పుడూ నచ్చేదని షిండే పేర్కొన్నారు.సినీ పరిశ్రమలో పదేళ్లుగా తన పద్ధతుల్లో ఎటువంటి మార్పు రాలేదని సయాజీ షిండే తెలిపారు. ఆయన పనిపైనే పూర్తి ఏకాగ్రతతో ఉంటారని, పార్టీలు, గ్రూపులకు దూరంగా ఉంటారని చెప్పారు. వందకు పైగా చిత్రాలలో నటించినా, ప్రతి షూటింగ్‌లో ఒక విద్యార్థిలా డైరెక్టర్‌ను సన్నివేశం గురించి అడిగి, అసిస్టెంట్‌తో మాట్లాడి, పెన్, ప్యాడ్‌తో డైలాగులు రాసుకుని, వాటిపై పని చేస్తానని వెల్లడించారు. ఇది తన నిబద్ధతకు నిదర్శనమని, దీనివల్లే తాను ఎక్కువ సినిమాల్లో నటించగలిగానని తెలిపారు. సయాజీ షిండే తన కుటుంబ జీవితం గురించి మాట్లాడుతూ.. తన కుటుంబంలో ఎవరూ సినీ పరిశ్రమలో లేరని, తనది వ్యవసాయ కుటుంబమని తెలిపారు. నటుడిగా సయాజీ షిండే తమిళంలో 50, కన్నడలో 35-40, మరాఠీ, హిందీ, మలయాళంలోనూ సినిమాలు చేశారు.రాఖీ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్, సుహాసినిలతో కలిసి పనిచేసిన అనుభవం గురించి మాట్లాడుతూ, సెట్‌లో ప్రతి ఒక్కరూ తమ పాత్రలపైనే దృష్టి సారిస్తారని, అక్కడికి వచ్చిన తర్వాత ఎవరూ స్టార్ కాదని, అందరూ కుటుంబ సభ్యుల్లాగే ఉంటారని చెప్పారు.